విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

సోమవారం 29 జనవరి 2024 | 8 పేజీలు

తెరపైకి రోజుకో పేరు

వైసీపీలో...ఎంపీ, గిద్దలూరు, మార్కాపురం అభ్యర్థులపై ఉత్కంఠ

- స్థానికులకే టిక్కెట్లు ఇవ్వాలంటూ గిద్దలూరు వైసీపీ నేతల్లో తిరుగుబాటు
- అయోమయంలో నేతలు
- నేడు ఐదవ జాబితా విడుదల చేసే అవకాశం

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ఒంగోలు పార్లమెంట్‌తో పాటు గిద్దలూరు, మార్కాపురం నియోజకవర్గాల నుంచి బరిలో దించే అభ్యర్థుల విషయంలో అంతా గందరగోళం నెలకొంది. తెరమీదకు రోజుకో కొత్తపేర్లు వినిపిస్తున్నాయి. ఒంగోలు ఎంపీ, గిద్దలూరు, మార్కాపురం టిక్కెట్లు వైసీపీ అధిష్టానం ఎవరికి కేటాయిస్తుందోనన్న ఉత్కంఠ అందరిలో నెలకొంది. మరోపక్క రోజుకో కొత్తపేరు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో స్థానికులకే టిక్కెట్టు ఇవ్వాలంటూ గిద్దలూరు నియోజకవర్గంలోని వైసీపీ ముఖ్యనేతలందరూ వివిధ రూపాయల్లో నిరసన వ్యక్తం చేస్తున్నారు. మార్కాపురం నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే నాగార్జునరెడ్డితో పాటు వైసీపీ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి కూడా టిక్కెట్టు కోసం గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. ఒక దశలో జంకెకే టిక్కెట్టు అంటూ ప్రచారం జరిగింది. రెండు మూడు రోజుల్లో సీన్ మారి స్థానిక ఎమ్మెల్యేకే టిక్కెట్టు అన్నారు. ప్రస్తుతం ఇద్దరి పేర్లు వినిపించడం లేదు. వైసీపీ అధిష్టానం నిర్ణయాలు ఎప్పుడు ఎలా ఉంటాయో తెలియని అయోమయం పరిస్థితి జిల్లాలో నెలకొనివుంది. నేడు వైసీపీ ఐదవ జాబితా విడుదలయ్యే అవకాశం ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. అయితే ఈ జాబితాలో గిద్దలూరు, మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థులతో పాటు ఒంగోలు ఎంపీ పేర్లు ఉంటాయా ఉండవా అనే అనుమానాలు లేకపోలేదు. ఇప్పటివరకు అయితే స్పష్టంగా ఎవరు బరిలోకి దిగుతున్నారన్నది మాత్రం అందరిలోను ఉత్కంఠగా ఉంది. ఒక దశలో మార్కాపురం ఎమ్మెల్యే నాగార్జునరెడ్డిని గిద్దలూరు నుంచి గిద్దలూరు నుంచి ఎమ్మెల్యే అన్నా రాంబాబును లేదా తన కుమారున్ని మార్కాపురం నుంచి బరిలో దించే అవకాశం ఉన్నట్లు సమాచారం అందింది. దీనిపై అన్నా రాంబాబు-నాగార్జునరెడ్డి ఇరువురు అసంతృప్తిగా ఉన్నారు. దీంతో మరోసారి సోమవారం ఈ ఇరువురు సీఎంను కలిసే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి ఎవరనేది మాత్రం స్పష్టంగా తెలియడం లేదు. గతంలో చిత్తూరు జిల్లాకు చెందిన చేవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పేరు వినిపించగా ప్రస్తుతం ఆర్‌కె రోజా పేరు కూడా తెరమీదకు వచ్చింది. దీంతో అంతా అయోమయం మిగతా 2 లో ...

వెలిగొండ పూర్తి అయ్యేవరకు

ఉద్యమిస్తాం

జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి ఇమ్మడి కాశీనాథ్

విశాలాంధ్ర - మార్కాపురం : పశ్చిమ ప్రాంత ప్రజల ఆశాజ్యోతి అయిన పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని, అలాగే ముంపు బాధితులకు ఆర్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని, వెనుకబడిన పశ్చిమ ప్రాంత కేంద్రమైన మార్కాపురాన్ని జిల్లాగా ప్రకటించాలని కోరుతూ నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి ఇమ్మడి కాశీనాథ్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం చేపట్టిన పాదయాత్రకు మంచి స్పందన లభించింది. ఈ పాదయాత్ర జనసేన, టిడిపి కార్యకర్తలు, ప్రజల ఆనందోత్సవాల మధ్య ప్రారంభమైంది. ఈ సందర్భంగా జనసేన పార్టీ కార్యాలయం నుండి ప్రారంభమైన పాదయాత్ర ప్రదర్శన కంభం బస్టాండ్, పాత బస్టాండ్, నాయుడు బజార్, రథం బజార్, అమ్మవారి శాల బజార్ల మీదుగా బోడపాడు గ్రామ వైపు సాగింది. ఈ సందర్భంగా పాత బస్టాండ్ లో నియోజక వర్గ పార్టీ ఇంచార్జీ ఇమ్మడి కాశీ నాథ్ ఆధ్వర్యంలో మిగతా 2 లో ...

బాపట్లలో టీడీపీ ఆపరేషన్ ఆకర్ష్

- టీడీపీలోకి పెరుగుతున్న చేరికలు
- అసంతృప్తి నేతల, కార్యకర్తలపై గాలం
- త్వరలో భారీ చేరికలకు పక్కా ప్లాన్
- మైండ్ గేమ్ షురూ చేసిన 'వేగేశన'

బాపట్ల జిల్లా కేంద్రంలో టీడీపీ జెండా ఎగురవేయాలని చంద్రబాబు ఇచ్చిన మాట మేరకు ఇంచార్జీ వేగేశన నరేంద్రవర్మ ఆచరణలో పెట్టారు. గత రెండు దశాబ్ధాలుగా టీడీపీ బాపట్లలో ఓటమి చెందింది. దీంతో 2024 ఎన్నికల్లో ఎట్టి పరిస్థితుల్లో టీడీపీ గెలవాలని పార్టీ అధినేత ఆలోచన మేరకు ఇంచార్జీ వేగేశనతో పాటు ద్వితీయ శ్రేణి నాయకత్వం నడుం బిగించింది. 2లో

- విశాలాంధ్ర బ్యూరో, బాపట్ల :

చీరాల బరిలో రాజకీయ కాక

- తామే అభ్యర్థులమని ప్రకటించుకుంటున్న నేతలు
- అధిష్టానాలు మౌనం
- కార్యకర్తల్లో అయోమయం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో చీరాల నియోజక వర్గంలో ఎవరికి వారు తామే అభ్యర్థుల మంటూ ప్రకటించుకుంటున్నారు. ఈ నెల 22వ తేదీన వైకాపా సామాజిక సాధికార బస్సు యాత్ర చీరాల ఇంఛార్జి కరణం వెంకటేష్ నాయకత్వంలో నిర్వహించారు. ఆ యాత్రకు నియోజకవర్గంలోని నలుమూలల నుండి కార్యకర్తలు హాజరయ్యారు. మంత్రి మేరుగ నాగార్జున, వైకాపా జిల్లా అధ్యక్షులు మోపిదేవి వెంకటరమణ, బాపట్ల పార్లమెంటు సభ్యులు నందిగం సురేష్‌లు, ఎమ్మెల్సీ పోతుల సునీత ఇతర నాయకుల సమక్షంలో కరణం వెంకటేష్ చీరాల వైకాపా అభ్యర్థి అని, అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. పర్చూరు నియోజకవర్గం వైకాపా ఇంఛార్జి ఆమంచి కృష్ణమోహన్ తన అనుచరులతో సమావేశమై చీరాలలో పోటీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం పర్చూరు నియోజకవర్గ ఇంఛార్జిగా ఉన్న ఆయన ఏ పార్టీ తరపున బరిలోకి దిగుతారోనన్న విషయం ఆసక్తికరంగా మారింది. గతంలో ప్రధాన పక్షాల నుండి కాకుండా స్వతంత్రంగా నవోదయ పార్టీ నుండి పోటీ చేసి గెలుపొందిన చరిత్ర కూడా ఆమంచికి ఉన్నది. జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆమంచి శ్రీనివాసరావు (స్వాములు) పందిళ్లపల్లి నుండి దేశాయిపేట వరకు జనసేన జన జాగృతి పాదయాత్రను నిర్వహించి చీరాల నుండి జనసేన అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. తెదేపా జనసేన పొత్తులో ఉన్నప్పటికీ పోటీ చేసే నియోజక వర్గాలను ప్రకటించలేదు. మరి చీరాల అభ్యర్థిగా పోటీ ఎలా చేస్తారని శ్రేణులు చర్చించు కుంటున్నాయి. మాజీ మంత్రి పాలేటి రామారావు తన అనుచరులతో సమావేశం అయ్యి తాను చీరాల నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్నట్లు సంకేతాలు ఇచ్చారు. తెలుగు దేశం పార్టీ నుండి ఎం.ఎం కొండయ్య ఇంఛార్జిగా ఉండి తెదేపా శ్రేణుల్లో జవసత్వాలు తీసుకునివచ్చారు. కానీ ఇప్పుడు చేనేత వర్గాల వారికి పోటీ చేసే అవకాశం ఇవ్వాలని, స్థానికతను ముందుకు తీసుకుని వచ్చి కనీసం ముగ్గురు నాయకులు తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నారు. లోకేష్ చెప్పాడని పోటీలో తామే ఉంటున్నామని అంటున్నారు. మరి వీరిలో ఎంతమందికి అధిష్టాన వర్గాలు అవకాశం ఇస్తాయో తెలియదు. అధిష్టాన వర్గాలు మౌనం దాల్చి ఎవ్వరికీ స్పష్టత ఇవ్వకుండా ఉన్నంత కాలం శ్రేణుల్లో అయోమయం ఏర్పడి, ఏ పరిణామాలకు దారి తీస్తుందో అని ప్రజలు చర్చించు కుంటున్నారు. బలమైన నాయకత్వమే కాదు అంకిత భావంతో పనిచేసే కార్యకర్తలకు స్పష్టత ఇవ్వకుండా నానుస్తుంటే మంచి కన్నా ఎక్కువగా చెడు జరిగే పరిస్థితులు ఎదుర్కొనవలసి రావచ్చు. మరి శ్రేణులకు స్పష్టత నిచ్చే దిశగా పార్టీ అధిష్టాన వర్గాలు ముందడుగు వేస్తాయా కాలమే నిర్ణయించాలి.

ఎస్టీయూ మండల అధ్యక్ష కార్యదర్శుల ఎంపిక

విశాలాంధ్ర - తర్లు పాడు : మండల కేంద్రమైన తర్లుపాడు లోని స్థానిక శ్రీ శక్తి భవన ప్రాంగణమునందు ఎస్టీయూ ఉపాధ్యాయుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఎస్టియు అసోసియేషన్ అధ్యక్షుడుకే ఎర్రయ్య. పాల్గొన్నాడు. కే ఎర్రయ్య ఎస్ టి యు ఉపాధ్యాయుల సమావేశంలో మండల నూతన అధ్యక్ష కార్యదర్శులు ఎంపిక పై చర్చ నిర్వహించడం జరిగింది. అనంతరం మండల ఉపాధ్యాయ సమస్యలపై చురుకైన పాత్ర పోషిస్తూ ఎప్పటికప్పుడు సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుట్టి వారిలో మంచి విలువైన ఫలితాలు సాధించినట్లు సమావేశం తీర్మానించబడింది. దీంతో గతంలో పనిచేసిన అధ్యక్షుడిని కె.వి జగన్ బాబును మరల మండల నూతన ఎస్టియు మండల కమిటీ అధ్యక్షుడిగా ప్రధాన కార్యదర్శిగా ఎస్ కే నజీర్ అహ్మద్‌ను, కోశాధికారిగా అంజని కుమారులను కమిటీ ఏక గ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికల అధికారులుగా మార్కాపురం డివిజన్ ఎస్టియు నాయకులు అక్కల నారాయణ ఎన్ వి ఎస్ ప్రసాదులు సమక్షంలో ఎన్నిక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో షేక్ మౌలాలి,ఆర్ సంజీవ్ కుమార్, వై రంగ స్వామి రెడ్డి, గంగుల రామచంద్రుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

వెదుళ్ళ చెరువులో 20 మంది టీడీపీలోకి

విశాలాంధ్ర- వెలిగండ్ల: మండలంలోని వెదుళ్ళ చెరువు గ్రామనికి చెందిన 20 మంది మండల పార్టీ మాజీ అధ్యక్షులు శ్యామల కాశిరెడ్డి మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో కనిగిరి నియోజకవర్గం తెలుగుదేశం ఇంచార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదివారం టిడిపి కండువలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వీరు శ్యామల కాశిరెడ్డి సొంత స్వగ్రామానికి చెందినవారు గ్రామ నాయకులు మండల నాయకత్వం చేస్తున్న కృషి పట్టుదల శ్యామల అన్న మంచితనంతో పార్టీ లోకి స్వచ్ఛందంగా వస్తున్నామని వారు తెలిపారు. ఉగ్ర మాట్లాడుతూ రాష్ట్రంలో పాలన అధ్వానంగా ఉందని ప్రజల పడుతున్న కష్టాలను ప్రభుత్వం గుర్తించగనే టిడిపిలోకి వలసలు ప్రారంభయ్యాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం క్లస్టర్ ఇంచార్జ్ దొడ్డ వెంకటసుబ్బారెడ్డి, నియోజకవర్గం తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్రభూపాల్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గోన ప్రతాప్, కొండు భాస్కర్ రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి యద్దనపూడి సాల్మన్ రాజ్ , మండల తెలుగు రైతు అధ్యక్షులు మినీగా కాశయ్య,వేన్నా రమణారెడ్డి, బొబ్బు భూపాల్ రెడ్డి, గంజి రాజశేఖర్ రెడ్డి చందా బాలకాశిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వొద్దు

విశాలాంధ్ర పీసీపల్లి : మైనర్ పిల్లలకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వకూడదని స్థానిక ఎస్సై జి.కోటయ్య తెలియజేశారు. శనివారం నో యాక్సిడెంట్ డే సందర్భంగా మైనర్ పిల్లలు వాహనాలు నడుపుతున్నడం గమనించి వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఎస్సై మాట్లాడుతూ వలన మైనర్ పిల్లలకు వాహనాలు ఇచ్చి ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించి మైనర్ పిల్లలకు వాహనాలు ఇచ్చిన తల్లిదండ్రులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

తెరపైకి రోజుకో పేరు

(మొదటిపేజీ తరువాయి)

పరిస్థితి నెలకొంది. ప్రస్తుత ఎంపీగా ఉన్న మాగుంట శ్రీనివాసరెడ్డికి మాత్రం వైసీపీ నుంచి మళ్లీ అవకాశం దక్కే పరిస్థితి కనిపించడం లేదు. సీఎం మాగుంటకు టిక్కెట్టు ఇవ్వనని తెగేసి చెప్పారు. అయినా జిల్లాకు చెందిన మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డితో పాటు దర్శి ఎమ్మెల్యే అభ్యర్థి బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డితో పాటు మంత్రి ఆదిమూలపు సురేష్ మరికొంతమంది ముఖ్యనేతలు కూడా మాగుంటకే అవకాశం కల్పిస్తే బాగుంటుందని తమ అభిప్రాయాన్ని వెల్లడించినప్పటికీ వారి అభిప్రాయం కూడా వినేందుకు ముఖ్యమంత్రి సిద్ధంగా లేరన్నది విశ్వసనీయ సమాచారం. అసలు మాగుంట శ్రీనివాసరెడ్డి పట్ల జగన్మోహన్‌రెడ్డి అంత కఠినంగా ఎందుకుంటున్నారన్నది అందరిలోను తలెత్తుతున్న ప్రశ్న. మాగుంటను కాదని వైసీపీ అధిష్ఠానం ఒంగోలు అభ్యర్థిగా మరొకరి పేరు ప్రకటించిన మరుక్షణమే మాగుంట శ్రీనివాసరెడ్డి తెలుగుదేశం పార్టీలో చేరే అవకాశాలు ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.

బాపట్లలో టీడీపీ ఆపరేషన్ ఆకర్ష్

- టీడీపీలోకి పెరుగుతున్న చేరికలు
- అసంతృప్తి నేతల, కార్యకర్తలపై గాలం
- త్వరలో భారీ చేరికలకు పక్కా ప్లాన్
- మైండ్ గేమ్ షురు చేసిన వేగేశన

విశాలాంధ్ర బ్యూరో - బాపట్ల : బాపట్ల జిల్లా కేంద్రంలో టీడీపీ జెండా ఎగరవేయాలని పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట మేరకు ఇంచార్జీ వేగేశన నరేంద్రవర్మ ఆచరణలో పెట్టారు. గత రెండు దశాబ్దాలుగా టీడీపీ బాపట్లలో ఓటమి చెందింది. దీంతో 2024 ఎన్నికల్లో ఎట్టి పరిస్థితుల్లో టీడీపీ గెలవాలని పార్టీ అధినేత ఆలోచన మేరకు ఇంచార్జీ వేగేశనతో పాటు ద్వితీయ శ్రేణి నాయకత్వం నడుం బిగించింది. ఇందులో భాగంగా గత కొన్ని నెలలుగా పార్టీలో చేరికలు జరుగుతూనే ఉన్నాయి. యువత, మహిళలు పార్టీ కార్యాలయానికి వచ్చి మరీ పార్టీ కండువా కప్పుకోవటం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

– టీడీపీ గెలుపే ప్రధాన అజెండాగ టీడీపీ జెండాను ప్రతి గ్రామంలోకి ప్రజల వద్దకు తీసుకు వెళ్లేందుకు వేగేశన పక్కా ప్లాన్‌తో ముందుకు వెళు తున్నారు. ఇందులో భాగంగా నియోజకవర్గంలోని కర్లపాలెం, బాపట్ల, పిట్టలవానిపాలెం మండలాల నుంచి గ్రామపెద్దలతో పాటు మహిళలను, యువకులను పార్టీలోకి ఆహ్వానించారు. నియోక వర్గ వ్యాప్తంగా డిసెంబర్, జనవరి నెలల్లో 500 మంది పార్టీలో చేరటం వైసీపీ క్యాడర్‌లో కొంత ఆందోళన మొదలైంది. ఫిబ్రవరి నెలలో నియోజకవర్గ వ్యాప్తంగా ఒకేసారి భారీ ర్యాలీతో పలువురు ప్రజాప్రతినిధులతో పాటు ద్వితీయశ్రేణి నాయకులను పార్టీలో చేర్చుకునేందుకు తీవ్ర కసరత్తు జరుగుతుందని భోగొట్టా.

– పిట్టలవానిపాలెం మండలంలో మాజీ సర్పంచ్ కృష్ణమూర్తిరాజు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. అదేవిధంగా మండేవారిమాలపల్లి నుంచి 30 మంది పార్టీలో చేరారు. కర్లపాలెం మండలంలో కర్లపాలెం పంచాయితీ ఉపసర్పంచ్ పఠాన్‌తో పాటు 100 మంది అతని అనుచరులతో కలిసి కర్లపాలెం టీడీపీ కార్యాలయంలో పార్టీ కండువాలు కప్పుకున్నారు. అదేవిధంగా కర్లపాలెం ప్రస్తుత జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్‌రెడ్డి తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడు సమక్షంలో వేగేశన నరేంద్రవర్మ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. అతనితో పాటు సుమారు 30 మంది టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. బాపట్ల మండలంలో సుబ్బారెడ్డి పాలెంకు చెందిన గ్రామ వాలంటీర్ భోగిరెడ్డి ఏసురత్నంరెడ్డితో పాటు 42 మంది గ్రామస్తులు టీడీపీ కండువ కప్పుకున్నారు. దరివాదకొత్తపాలెం గ్రామం నుంచి గ్రామ పెద్దలతో సహా 20 మంది పార్టీలో చేరారు. వైఎస్సార్ నగర్ నుంచి 46 మంది వైసీపీని వీడి టీడీపీ తీర్థం పుచ్చు కున్నారు. మర్రిపుడి గ్రామానికి చెందిన 35 మంది, ఈతేరు, పూండ్ల గ్రామాల నుంచి 10 మంది, చింతా వారిపాలెం నుంచి 28 మంది, సువార్తపురం నుంచి 40 మంది బేతపూడి నుంచి 50 మంది వైసీపీని వీడి టీడీపీ కండువా కప్పుకున్నారు.

– గత రెండు నెలలుగా పలువురు బహిరంగంగా వైసీపీని వీడి టీడీపీలోకి వస్తున్నా వైసీపీ అధినాయకత్వం స్థానిక నాయకత్వం ఏ మాత్రం దృష్టి సారించకపోగా పార్టీ వీడే వారిని తీవ్రస్థాయిలో విమర్శించటం తీవ్ర చర్చనీ యాంశంగా మారింది. వైసీపీకి ప్రధాన ఓటు బ్యాంకుగా ఉన్న రెడ్డి, ఎస్సీ సామాజిక వర్గాలకు చెందిన వ్యక్తులు టీడీపీలో చేరుతున్నా ఎందుకు మౌనంగా ఉంటున్నారనేది వైసీపీ ద్వితీయ శ్రేణి నాయకులను, క్యాడర్‌ను కలవరపెడుతుంది. టీడీపీ ఇంచార్జీ వేగేశనతో పాటు ద్వితీయశ్రేణి నాయ కత్వం ఆపరేషన్ ఆకర్ష్‌కు దాటికి ఏ రోజు ఏ గ్రామం నుంచి ఎంతమంది వైసీపీని వీడి టీడీపీలో చేరుతారో అంతుచిక్కటం లేదు. వైసీపీ నాయకత్వం మేలేకోకుంటే టీడీపీలో చేరే వారి సంఖ్య గణనీయంగానే ఉంటుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

కాంట్రాక్ట్ ఆరోగ్య కార్యకర్త మృతి

కుటుంబానికి న్యాయం చేయాలని కోరిన కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ యూనియన్

విశాలాంధ్ర - ముండ్లమూరు : ముండ్లమూరు మండలంలోని మారెళ్ళ గ్రామానికి చెందిన కాంట్రాక్ట్ ఆరోగ్య కార్యకర్త ఎర్రి బోయిన శ్రీనివాసులు(51) ఆదివారం గుండెపోటుతో మృతి చెందాడు. భార్య రాధ, ఇరువురు కుమార్తెలు సాయి, శ్రీ బిందు ఉన్నారు. శ్రీనివాసులు ప్రస్తుతం అద్దంకి మండలంలోని మోదపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కాంట్రాక్టు హెల్త్ అసిస్టెంట్ గా పని చేస్తున్నారు. కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేస్తూ ప్రభుత్వ ఇటీవల ఉత్తర్వులు వెలువరించింది. అందుకు సంబంధించిన పత్రాలు కూడా జిల్లా అధికారులకు పంపియున్నారు. శనివారం డి ఎం అండ్ హెచ్ ఓ ఆఫీస్ కి వెళ్లి వచ్చాడని కుటుంబ సభ్యులు తెలిపారు. జిల్లా లోని వైద్య ఆరోగ్యశాఖ కార్యానికి వెళ్లి ఇంటికి వచ్చి గుండె నొప్పి అని చెప్పి అకస్మాత్తుగా క్రింద పడిపోయాడు. శ్రీనివాసులను కుటుంబ సభ్యులు ఒంగోలు తీసుకెళుతుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. శ్రీనివాసులు మృతిచెందడంతో కుటుంబ సభ్యులు బంధుమిత్రులు తీవ్ర విషాదంలో మునిగి పోయారు. కాగా వైద్య ఆరోగ్యశాఖ కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం రాష్ట్ర సభ్యుడు టి రమణ రెడ్డి సంఘ సభ్యులు శ్రీనివాసులు మృతదేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు. గత 22 సంవత్సరాలుగా కాంట్రాక్టు ఉద్యోగుగా పనిచేస్తున్న శ్రీనివాసులు, ఇటీవల ప్రభుత్వం పర్మినెంట్ చేస్తూ అందుకు సంబంధించిన సర్వీస్ రికార్డులను పరిశీలిస్తుందని, గత ఆరు నెలలుగా కాంట్రాక్టు ఆరోగ్య కార్యకర్తలు ఎప్పటికప్పుడు తమ సర్వీస్ రెగ్యులర్ అవుతుందో కాదోనని ఆందోళన చెంది అసువులు బాసారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మృతుడి కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మృతునికి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో చాగం రెడ్డి కొండారెడ్డి , సర్పంచ్ గోపన బోయిన వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు , సిపిఐ మండల కార్యదర్శి సుంకర అంజిరెడ్డి, మారెళ్ళ గ్రామ సిపిఐ కార్యదర్శి ఎర్రి బోయిన కోటయ్య, కే ఏ రాజు, నాగేశ్వరరావు, ఎస్ కే యం యం సుభాని, ప్రసాదు ,అబ్దుల్ సత్తార్, అంజిరెడ్డి, జానీ, మరియ కుమార్, సతీష్, మధు, అనంతలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

వెలిగొండ పూర్తి అయ్యేంతవరకు ఉద్యమిస్తాం

(మొదటిపేజీ తరువాయి)

జరిగిన చేసిన బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా హాజరైన చీరాల నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి ఆమంచి స్వాములు, ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ లు మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే సంవత్సరం లోపు వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి ప్రజలకు సాగునీరు, త్రాగునీరు అందిస్తామని చెప్పిన జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి ఐదు సంవత్సరాలు గడుస్తున్న నేటికీ పూర్తి చేయలేదని విమర్శించారు. వైసిపి గత ఎన్నికల్లో గెలుపు పొందెందుకు, రాజకీయ లబ్ధి కోసం వెలిగొండ ప్రాజెక్టును వాడుకుందని విమర్శించారు. పశ్చిమ ప్రాంతంలో వర్షాధారం తప్ప మరో నీటి ప్రత్యామ్నాయం లేని ఈ ప్రాంతాన్ని ప్రత్యేక దృష్టితో చూడాల్సిన వైసీపీ ప్రభుత్వం పూర్తిగా మోసం చేసిందని విమర్శించారు. మరో నాలుగు ఐదు మాసాలలో రాష్ట్రంలో టిడిపి, జనసేన ప్రభుత్వం రానుందని ఆమంచి ,రాయపాటి లు ధీమా వ్యక్తం చేశారు.జిల్లా టిడిపి అధికార ప్రతినిధి శాసనాల వీరబ్రహ్మం మాట్లాడుతూ వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం కోసం సర్వం త్యాగం చేసిన ముంపు గ్రామాల బాధితులకు నేటికీ ఆర్.ఆర్ ప్యాకేజీ కింద నిధులను ఇవ్వకపోవడంతో వారంతా తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. బాధితులకు ఇవ్వాల్సిన ప్యాకేజీ అందించకుండా మరోవైపు ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయిందని రాష్ట్ర ప్రభుత్వం చెప్పడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. రాష్ట్ర టిడిపి వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి వక్కల గడ్డ మల్లికార్జున మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం గత ఐదు సంవత్సరాల కాలంలో ప్రజా సమస్యలను గాలికి వదిలేసిందని విమర్శించారు. గతంలో ఎన్నడు లేని విధంగా నిత్యవసర, ఇసుక, సిమెంటు, ఉక్కు తదితర ధరలు గణనీయంగా పెరిగిపోయాయని, దీంతో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర అసంతృప్తితో కొట్టుమిట్టాడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి, జనసేన, వివిధ ప్రజాసంఘాల నాయకులందరూ కాశీనాథ్ చేపట్టిన పాదయాత్రకు సంపూర్ణ మద్దతును ప్రకటించి విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు డాక్టర్ ఎస్ కె ఇమామ్ సాహెబ్, రాష్ట్ర జనసేన పార్టీ నాయకులు గరికపాటి వెంకట్, గౌతమ్, స్థానిక టిడిపి నాయకులు డాక్టర్ ఎస్ కె మౌలాలి తాళ్లపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

'చిలకల'ను కలిసిన దద్దాల నారాయణ

విశాలాంధ్ర- వెలిగండ్ల: వైసిపి కనిగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ ఎన్నిక కాబడిన డాక్టర్ దద్దాల నారాయణ మొట్టమొదటిసారిగా వెలిగండ్ల మండలానికి ఆదివారం విచ్చేసి పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు ఎంపీటీసీ చిలకల వెంకటేశ్వర్‌రెడ్డి, గోకులం కృష్ణారెడ్డిలను జడ్పీటిసి గుంటక తిరుపతిరెడ్డితో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన మాట్లాడుతూ రానున్న 2024 ఎన్నికలలో వైఎస్ఆర్ పార్టీని అధికారంలో తీసుకొచ్చేందుకు కలిసికట్టుగా వైఎస్ఆర్ కుటుంబం పనిచేయాలని అందులో తారతమ్య భేదాలు లేకుండా పనిచేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు కటికల వెంకటరత్నం, శేఖర్ రెడ్డి, దద్దాల రాములు, ఆదిరెడ్డి, పాణ్యం మురళి, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పురవీధుల్లో సందడిగా తిరిగిన 'ఉగ్ర'

విశాలాంధ్ర కనిగిరి : కనిగిరి ప్రధాన రహదారుల్లో మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదివారం కనిగిరి ప్రజలతో కలిసి సందడిగా తిరిగారు. నాజ్ సెంటర్, ఎమ్మెస్సార్ రోడ్, శ్రీనివాస హాల్ రోడ్ సెంటర్లో ఉన్న ప్రజలను, స్నేహితులను, కార్యకర్తలను, నాయకులను పలకరించుకుంటూ .. ప్రజల యోగక్షేమాలు తెలుసుకుంటూ.. టీ తాగారు. కనిగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ చిన్న మస్తాన్, ఆర్యవైశ్య నాయకులు కోట సురేష్ కుమార్,కొరిపర్తి మారుతి కుమార్, కొప్పరపు సత్యాలు, ఓలేటి చిన్న , వెలుగురి చంద్రశేఖర్, రాచపూడి వెంకటేశ్వర్లు, అద్దంకి చిన్నబాబు, గోనుగుంట శ్రీనివాసులు,మామిడి రమేష్ ఇతర పట్టణ ప్రముఖులతో కలిసి సరదాగా మాట్లాడారు.

ప్రైవేటు కార్యక్రమంలో 'ఉగ్ర'

విశాలాంధ్ర- హనుమంతునిపాడు: కనిగిరి పట్టణంలోనే కేశిరెడ్డి నగర్ లో సూరపురెడ్డి రామలింగారెడ్డి నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కనిగిరి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ మరియు మాజీ శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొని రామలింగారెడ్డి దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హనుమంతునిపాడు టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, గాయం రామిరెడ్డి,చీకటి వెంకటసుబ్బయ్య,సర్పంచ్ సానికొమ్ము బ్రహ్మారెడ్డి పాల్గొని వారికి అభినందనలు తెలిపారు.

5న చలో విజయవాడ విజయవంతం చేయండి

విశాలాంధ్ర - కనిగిరి : అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఫిబ్రవరి 5వ తేదీ తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బి టి ఏ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లక్కీపోగు ఆంటోనీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత ఐదు సంవత్సరాల నుంచి ఉపాధ్యాయులకు చెల్లించవలసిన ఆర్థిక బకాయిలు వెంటనే చెల్లించాలన్నారు. రెండు సంవత్సరాల నుంచి సరెండర్ లీవులు, ఏపీ జిఎల్ ఐ రుణాలు చెల్లించడం లేదన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత సిపిఎస్ ని రద్దుచేసి ఓపిఎస్ ను పునరుద్ధరణ చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జిపిఎస్ తీసుకొచ్చి మరో కొత్త సమస్య సృష్టించారన్నారు. ఉపాధ్యాయ ఉద్యోగ వర్గాలు మానసిక ఒత్తిడికి గురవుతున్నాయని,ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి ఉపాధ్యాయ విద్యా రంగంలో ఉన్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కనిగిరి మండల బిటిఏ సెక్రటరీ రంగారావు, ఏసుదాసు పిసిపల్లి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏ రాజారావు, చీర్ల మాధవరావు సిఎస్పురం నాయకులు డి చెన్నకేశవులు వెంకయ్య పాల్గొన్నారు.

లోకల్ ముద్దు, నాన్ లోకల్ వద్దు

విశాలాంధ్ర - బేస్తవారిపేట : రాబోయే 2024 ఎన్నికల్లో గిద్దలూరు నియోజకవర్గ వైసీపీఎమ్మెల్యే టికెట్‌ను లోకల్ అభ్యర్థికి మాత్రమే కేటాయించాలని ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డితో పాటు గిద్దలూరు నియోజకవర్గ వైసీపీ నాయకులు విజ్ఞప్తి చేశారు. లోకల్ ముద్దు, నాన్ లోకల్ వద్దు అంటూ స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో వైఎస్ఆర్సీపీ నాయకులు నిర్వహించిన మీడియా సమావేశం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానికులకే గిద్దలూరు వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలని వారి గళాన్ని వినిపించారు. ఒకవేళ తప్పనిసరి అయితే నాన్ లోకల్ అభ్యర్థిగా బాలినేని శ్రీనివాసరెడ్డికి టికెట్ కేటాయిస్తే సహకరిస్తామని, బాలినేనికి తప్ప మిగతా బయట వారికి సహకరించేది లేదని తేల్చి చెప్పారు. గతంలో గిద్దలూరు నియోజకవర్గానికి బయటవారిని తీసుకురావడం వల్ల తీరని నష్టం జరిగిందని, ఈసారి స్థానిక కార్యకర్తల, నాయకుల అభిప్రాయాలను పరిగణలోనికి తీసుకొని స్థానికులకే ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలని వారు కోరారు. స్థానికులకు ఎవరికి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చినా కలిసికట్టుగా పనిచేసి వైఎస్ఆర్ సీపీ అభ్యర్థి విజయం సాధించడానికి అందరం

కలసి కట్టుగా కృషి చేస్తామని ముక్త కంఠంతో తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమరోలు ఎంపీపీ కామూరి అమూల్య, కంభం ఎంపీపీ చేగిరెడ్డి తులసమ్మ, అర్ధవీడు జడ్పీటీసీ చెన్ను విజయమ్మ, సీనియర్ నాయకులు పాండురంగారెడ్డి, గిద్దలూరు మున్సిపల్ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, బేస్తవారిపేట మండల మాజీ వైసీపీ కో ఆర్డినేటర్ బొల్లా బాలిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ టీవీఎస్ పీ శర్మ, పలువురు ఎంపీటీసీలు, సర్పంచులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే టికెట్ ఆశిస్తున్న కామూరి రమణారెడ్డి, చేరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, బ్రహ్మానందరెడ్డిలు కూడా కార్యక్రమంలో పాల్గొనడం విశేషం.

టాలెంట్ టెస్ట్ విజేతగా సవలం బ్లెస్సీ

విశాలాంధ్ర- హనుమంతునిపాడు: శ్రీ శ్యామల వెంకటరెడ్డి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఆదివారం నాడు జరిగిన కనిగిరి నియోజకవర్గ స్థాయి 12వ టాలెంట్ టెస్ట్ లో హనుమంతునిపాడు మండల పరిధిలోని మహమ్మదాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని సవలం బ్లెస్సి ద్వితీయ బహుమతిని సాధించడం జరిగింది.ఈ సందర్భంగా విజేత సవలం బ్లెస్సిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాతం శ్రీనివాసరావు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు మరియు సిబ్బంది కలసి ఆ విద్యార్థిని అభినందించడం జరిగింది.

జాతీయ ఓబీసీ అధ్యక్షులు లక్ష్మణ్‌ను కలిసిన అప్పిశెట్టి

విశాలాంధ్ర-గిద్దలూరు: జాతీయ ఓ బి సి అధ్యక్షులు రాజ్య సభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్‌ను హైదరాబాద్ లోని ఆయన నివాసం లో గిద్దలూరు పట్టణ బిజెపి అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ శంకర్ ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలో బిజెపి పార్టీ చేస్తున్న పలు కార్యక్రమాలు ఆయనకు వివరించడం జరిగిందని ఆయన తెలిపారు.ఆయనను కలిసిన వారిలో నియోజకవర్గ ఎస్సీ మోర్చా ఇంఛార్జి బందారు జయ ప్రసాద్,తదితరులు ఉన్నారు.

కనిగిరిలో కార్డెన్ సెర్చ్

విశాలాంధ్ర కనిగిరి : కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని మంగళమాన్యంలో ఆదివారం తెల్లవారుజాము న పోలీసులు కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ చేశారు. శివరామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఇళ్లను సోదా చేసి రేషన్ కార్డులు ఆధార్ కార్డులను పరిశీలించారు. సిఐ శివరామకృష్ణారెడ్డి మాట్లాడుతూ అసాంఘిక కార్యక్రమాలపై ఉక్కు పాదం మోపేందుకు కార్యక్రమం చేపట్టామన్నారు. కనిగిరి ఎస్సై మాధవరావు, హనుమంతుడి పాడు ఎస్సై శివనాగరాజు ఆధ్వర్యంలో గతంలో కేసుల్లో ఉన్న నిందితులను.. సరైన ధ్రువపత్రాలు లేని ద్విచక్ర వాహనాలను ఆటోలను పరిశీలించారు. పోలీసుల సేవలు యోగించుకోవాలన్నారు.

నిఖా వేడుకల్లో ఎమ్మెల్యే అన్నా

విశాలాంధ్ర-కంభం: కంభం పట్టణంలో ని అర్బన్ కాలనిలో, ఆదివారం సయ్యద్.షంషు ద్దీన్ (షమ్ము) కుమార్తె నిఖా కార్యక్రమంలో గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ్యుడు అన్నా వెంకట రాంబాబు ముఖ్య అతిథిగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

అందరూ సామరస్యంగా ఉండాలి : ఎంపీటీసీ స్వామి

విశాలాంధ్ర- హనుమంతునిపాడు: మండల పరిధిలోని నందనవనం పంచాయతీకి చెందిన అగ్రహారం గ్రామస్తులు కొత్తూరు గ్రామస్తులు ఇరువర్గాల సమస్యల మీద నందనవనం ఎంపీటీసీ సూరిశెట్టి నారాయణస్వామి స్వగృహం దగ్గరకు వెళ్ళి వారి సమస్యలు తెలియజేశారు. వెంటనే ఎంపీటీసీ స్వామి స్పందించి వారితో మాట్లాడి వారి సమస్యలను సద్దిపుచ్చడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీటీసీ నారాయణస్వామి మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరూ గొడవలు పడకుండా కలిసికట్టుగా పనిచేసుకొని సుఖ సంతోషాలతో ఉండాలని ఎంపీటీసీ నారాయణస్వామి గ్రామస్తులకు తెలియజేశారు.

వివాహ వేడుకల్లో 'గంగసాని'

విశాలాంధ్ర-పామూరు: వైసిపి నాయకులు బారా పరీఫ్ కుమార్తె వివాహం ఆదివారం ఫంక్షన్ హాల్ లో వైభవముగా జరిగింది. ఈ వివాహ వేడుకలలో వైసిపి మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి, ఎంపీపీ గంగసాని లక్ష్మీ హుస్సేన్ రెడ్డి, కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, షేక్ షంషార్, మేడబలిమి గురవయ్య,మాజీ సింగల్ విండో అధ్యక్షులు చల్లా సుబ్బారావు, బజాజ్ బుజ్జి తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గోన ప్రతాప్

విశాలాంధ్ర- వెలిగండ్ల: తెలుగుదేశం మండల ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్న గోన ప్రతాప్ టిడిపి కనిగిరి నియోజకవర్గం సహకారంతో రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక కాబడిన ప్రతాప్‌కి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఉగ్ర మాట్లాడుతూ పార్టీ కోసం నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కొరకు కృషి చేస్తున్న ప్రతాప్‌కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతాప్ మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ 2024లో అధికారాన్ని చేపట్టబోతుందని కనిగిరి నియోజకవర్గం లోని ప్రజలు పార్టీని గెలిపించాలని కోరారు. టిడిపి కుటుంబ నేపథ్యం: ప్రతాప్ తెలుగుదేశం పార్టీ పుట్టుకనుంచి వారి కుటుంబం ఎన్టి రామారావు పార్టీ స్థాపించినప్పటి నుండి తన స్వగ్రామం గుడిపాటి పల్లెలో టిడిపి ఎదుగుదలకు గతం నుంచి నేటి వరకు కృషి చేస్తున్నారని ఎన్ని అవకాశాలు వచ్చినప్పటికీ పార్టీ మారకుండా నిబద్ధతగా పార్టీ కోసం పనిచేసి నేడు మండల స్థాయి నుంచి రాష్ట్రస్థాయికి ఎదగలిగారు నేడు ఎర్రగొండపాలెం టిడిపి ఇన్చార్జిగా ఉన్న ఎరిక్షన్ బాబుకు అత్యంత సన్నిహితంగా వ్యవహరిస్తూ ఉండేవాడని ఆయన ఎర్రగొండపాలెం కి వెళ్లడంతో పార్టీ కోసం నిరంతరం కష్టపడుతూ ఉండడంతో ఆయన క్రమశిక్షణ గమనించిన కనిగిరి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ ఉగ్ర ఆయనకు రాష్ట్రస్థాయి ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పదవి సిఫార్సు చేశారు .

విద్యార్హతలు: పదవ తరగతి వరకు గుడిపాటిపల్లి నందు నాగులవరం హై స్కూల్ నందు, ఇంటర్మీడియట్ కనిగిరి జూనియర్ కాలేజీలో, కనిగిరి ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ నందు బి ఏ పూర్తి చేసి మార్కాపురం నందు ఎల్.ఎల్.బి 2023లో చేయడంతో ఆయనకు మొదట నుండి టిడిపిలో కీలకంగా వ్యవహరిస్తున్నారు

పలువురు శుభాకాంక్షలు: జిల్లా టిడిపి అధికార ప్రతినిధి గౌదకట్ల హరికృష్ణ, నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జ్ దొడ్డ వెంకట సుబ్బారెడ్డి, మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్రభూపాల్ రెడ్డి, కొండు భాస్కర్ రెడ్డి, మండల తెలుగు రైతు అధ్యక్షులు మినీగా కాశయ్య, వెన్న రమణారెడ్డి, చందా బాల కాశిరెడ్డి, బొబ్బ భూపాల్ రెడ్డి, గంజి రాజశేఖర్ రెడ్డి, పలువురు నాయకుల కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

నేరాల నిర్మూలన కోసమే కార్డెన్ సెర్చ్

- పీసీపల్లి ఎస్సై జి.కోటయ్య

విశాలాంధ్ర - పీసీపల్లి : పీసీపల్లి మండలం నేరేడుపల్లి ఎస్టి కాలనీలో పీసీపల్లి ఎస్ఐ జి కోటయ్య తన సిబ్బందితో ఆకస్మికంగా కార్డెన్ అండ్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించి ఇళ్లను సోదాలు చేశారు. ప్రతి ఇంటిలో నివసిస్తున్న ప్రజలను నిద్రలేపి వారి ఆధార్ రేషన్ కార్డులను తనిఖీ చేసి వివరాలను తెలుసుకున్నారు. ఎస్సై కోటయ్య మాట్లాడుతూ స్థానికేతరులు ఎక్కువగా నివసిస్తున్న కాలనీలపై ప్రత్యేక దృష్టి సారించడమే కాకుండా నేరాల నిర్మూలన కొరకే కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహిస్తున్నామన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఆయా కాలనీలో అనుమానిత ప్రాంతాల్లో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు. పుకార్లను నమ్మకూడదని వాటిలో నిజానిజాలను స్థానిక పోలీసులను అడిగి తెలుసుకోవాలి అని చెప్పారు. ఎవరిపైనైనా అనుమానం వస్తే వెంటనే నా మొబైల్ నెంబర్ 9121102213 కు సమాచారం ఇవ్వాలని కోరారు.

ఉచిత షుగరు వైద్య శిబిరానికి విశేష స్పందన

శిబిరంలో 927మందికి పరీక్షలు

విశాలాంధ్ర - చీరాల : మండలంలోని స్థానిక వాడరేవు శ్రీ రామానంద ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆశ్రమం ఆవరణలో ఆదివారం నిర్వహించిన ఉచిత షుగరు వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది.927మంది ఉచితంగా వైద్య సేవలు అందించినట్లు తెలిపారు. వైద్య పరీక్షలు చేయించుకున్న 927మందికి నెల రోజులకు సరిపడు మందులు ఉచితంగా అందజేశారు.శిభిరానికి హాజరైన వారికి అల్పాహారం, తాగునీరు, ఇతర సహాయక ఏర్పాట్లు చేసినట్లు ఆశ్రమ మేనేజర్ నారాయణం సురేష్ తెలిపారు.మందులు వాడటంతోపాటు ఆహార అలవాట్లు, జీవన విధానం మార్చుకోవాలని వైద్యులు సూచించారు.మానసిక ఆందోళన తగ్గించుకునే విధంగా జీవన విధానం మార్చుకోవడం ద్వారా షుగరు నియంత్రణలో ఉంచుకోవచ్చని చెప్పారు.క్యాంపులో డాక్టర్ ఎం.రాజారాజేశ్వరి, డాక్టర్ కమలారాజేశ్వరి,డాక్టర్ లలిత్ ప్రకాష్,డాక్టర్ పేట శ్రీకాంత్, డాక్టర్ సుధాకర్ యాదవ్, డాక్టర్ సూర్యప్రకాష్ వైద్యపరీక్షలు చేశారు. ట్రస్ట్ ఉపాధ్యక్షులు కె.కృష్ణారావు,కామేశ్వరరావు, ఎంజి శంకరరావు, కుమార్, ఎ.సురేష్, మిత్ర ల్యాబ్ వలి, దుర్గగుడి శీను, గోపాల్, సాయి ఫణికిషోర్, వాడరేవు స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, చీరాల మహిళా కళాశాల విద్యార్థులు రోగులకు ఆహారం, తాగునీటి వసతుల ఏర్పాట్లను పర్యవేక్షించారు.

అభివృద్ధిపై ప్రశ్నిస్తే వ్యక్తిగత దాడులా?

- కాంగ్రెస్ జోలికొస్తే తగిన బుద్ధి చెప్తాం
- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఈదా సుధాకర్‌రెడ్డి హెచ్చరిక

విశాలాంధ్ర-ఒంగోలు : రాష్ట్ర అభివృద్ధిపై కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల ప్రశ్నిస్తే, వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు వ్యక్తిగత దూషణలను దిగటం ఆ పార్టీ నాయకుల దిగజారుడు తనానికి నాంది అని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఈదా సుధాకర్‌రెడ్డి ధ్వజమెత్తారు. డీసీసీ కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. పార్టీ జిల్లా అధ్యక్షులు ఈదా సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రకాశం జిల్లా కార్యకర్తలు సమావేశానికి మొదటిసారిగా రాష్ట్ర బాధ్యతలు తీసుకొని ఒంగోలుకు వచ్చిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి కి అలాగే ఆ కార్యక్రమానికి విజయవంతం కావడానికి ప్రకాశం జిల్లా నలుమూలల నుంచి విచ్చేసినటువంటి కార్య కర్తలకి, అభిమానులకి, నాయకులకి, మీడియాకి అందరికి కూడా ప్రకాశం జిల్లా కాంగ్రెస్ కమిటీ ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఈ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర నాయకత్వానికి జాతీయ నాయకులకి అందరికీ కూడా కృతజ్ఞతలు జిల్లా అధ్యక్షులు తెలియజేశారు. ఈ నెల 21వ తారీఖున రాష్ట్ర అధ్యక్షురాలుగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి ఈరోజు వరకు కూడా రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పర్యటిస్తూ, దానిలో భాగంగా ప్రభుత్వాన్ని చేసిన అభివృద్ధి గురించి చెప్పమంటే అది చెప్పుకోవడం చేతకాక అభివృద్ధి చేయక మా నాయకురాలు వైయస్ షర్మిల రెడ్డి ని వ్యక్తిగత విమర్శలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లికార్జున రావు ,జిల్లా ఆర్గనైజింగ్ జనరల్ సెక్రెటరీ దేవి రెడ్డి ఆదినారాయణ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు తెలగలపూడి బుజ్జి, జిల్లా ఉపాధ్యక్షులు సంజీవరెడ్డి ,ఐఎన్టీయూసీ అధ్యక్షులు ఉంగరాల శ్రీనివాసరావు ,జిల్లా నాయకులు జాకోబు ,సామ్యూల్ ,కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలోకి చేరికలు

విశాలాంధ్ర-ఒంగోలు : టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ ఆధ్వర్యంలో ఒంగోలు నగరంలోని 3వ డివిజన్ (బలరాం కాలిని)కు చెందిన వైసీపీ నాయకురాలు షైక్ మస్తాన్ మరియు వారి అనుచరులు ఆ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరడం జరిగినది.. ఈ కార్యక్రమం డివిజన్ నాయకులు, మైనారిటీ నాయకులు పాల్గొనడం జరిగినది.

30 నారా భువనేశ్వరి పర్యటన

విశాలాంధ్ర - యద్దనపూడి : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి రాష్ట్రంలో చేపట్టిన నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా ఈ నెల 30న యద్దన పూడిలో పర్యటించ న్నట్లు టిడిపి నాయకులు కనపర్తి నాగేశ్వరరావు తెలిపారు కొద్దిరోజుల క్రితం చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు తల్లడిల్లి తెలుగుదేశం అభిమానులు మృతి చెందటంతోవారి కుటుంబ సభ్యులను పరామర్శించి, కుటుంబానీ ఆదుకునేందుకు వస్తున్నట్లు ఆయన తెలిపారు. గ్రామానికి చెందిన టెక్కం నాగేశ్వరరావు కుటుంబ సభ్యులను పరామర్శిస్తారన్నారు. కావున మండలంలోని అన్ని గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సూరి శెట్టి శ్రీనివాసరావు, షేక్ బాజీ, కొండల రాయుడు, రాజేష్, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైభవంగా గంధ మహోత్సవం

విశాలాంధ్ర, కొల్లూరు : రాజస్థాన్‌లోని అజ్మీర్ షరీఫ్‌లో వెలసిన హజరత్ ఖ్వాజా గరీబ్ నవాజ్ రహమతుల్లాలిహి వారి పేరిట గంధ మహోత్సవ వేడుకలు ఆదివారం కొల్లూరు మంల కేంద్రంలో అత్యంత వైభవోపేతంగా వెలశాయి. తొలుత కొల్లూరులోని జెండా చెట్టు వద్ద నుంచి పూల చాదర్‌లతో అలంకరించిన జెండాను గ్రామంలోని పురవీధుల్లో ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. జెండా ఊరేగింపులో ముస్లింలతోపాటు, హిందువులు సైతం పాల్గొని మత సామరస్యానికి ప్రతీకగా నిలిచి కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు తీర్చుకుని భక్తిశ్రద్ధలను చాటుకున్నారు. అనంతరం జెండాను జెండా చెట్టు ప్రాంగణంలో ప్రతిష్టించి ప్రసాదాలు పంపిణీ చేశారు.

ఆయుష్మాన్ భారత్ ఆరోగ్యశ్రీ కార్డులు అందజేత

విశాలాంధ్ర - కొనకనమిట్ల : మండలంలోని పెదారికట్ల చినారి కట్ల సిద్దవరం గ్రామాల్లో మండల స్థాయి అధికారులు వికసితభారత్ సంకల్పయాత్రపై ఆదివారం అవగాహన క్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలను గురించి ప్రజలకు వివరించారు గ్రామాల్లో ఆయుష్మాన్ భారత్ ఆరోగ్యశ్రీ కార్డులను అందజేశారు. గొట్లగట్టు వైద్యాధికారి పృథ్వీరాజ్ ఈఓఆర్ డి ఆర్ జనార్దన్ దివ్యాంగుల విభాగం జిల్లా సెక్రెటరీ అధ్యక్షుడు నుసుం బాలచంద్రుడు హెచ్ ఈఓసీహెచ్‌వోలు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య వాదులను ఎన్నుకోండి

విశాలాంధ్ర - చీరాల : ఓటర్లు తమ విలువైన ఓటును ఆర్థిక నేరస్తులకు వేయకుండా ప్రజాస్వామ్య వాదులకు, అంబేద్కర్ సిద్ధాంతాన్ని,భారత రాజ్యాంగాన్ని కాపాడే బిఎస్పీకి వేసి బహుజన రాజ్యం తీసుకురావాలని బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడు గొర్రెపాటి రవికుమార్ అన్నారు. బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో చీరాల సాల్మన్ సెంటర్లో ఇంటింటికి బిఎస్పీ కార్యక్రమం నిర్వహించారు. బీఎస్పీ నాయకులు మాట్లాడుతూ ఓటు వేసే అవకాశం లేని పేద బడుగు బలహీన వర్గాలకు బాబా సాహెబ్ అంబేద్కర్ ఓటు హక్కు కల్పించారన్నారు.తమ విలువైన ఓటును దుర్వినియోగం చేయకుండా వివక్షణతో ఆలోచించి రాబోయే ఎన్నికలలో బీఎస్పీకి వేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ఇంచార్జి కాటి మార్క్, నియోజకవర్గం అధ్యక్షులు గొల్లపాటి రవికుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాజీ షరీఫ్, పుల్లయ్య,వంశీ, కోటేశ్వ రరావు, దాని,అర్జున రావు, పృథ్వీ, కొమ్ము సుబ్బారావు, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

ఉచిత మెడికల్ క్యాంప్

విశాలాంధ్ర - చీరాల : కిరాణా మర్చంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రైట్ నెట్వర్క్ హాస్పిటల్స్ సహకారంతో స్థానిక గంజిపాలెంలోని కిరాణా మర్చంట్స్ అసోసియేషన్ కల్యాణ మండపంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపులో డాక్టర్ సాంబశివరావు ఎం.డిజనరల్, డాక్టర్ నాగూర్ క్రిటికల్ కేర్ మేనేజ్మెంట్ పాల్గొన్నారు.బి పి,షుగర్, గుండె దడ,ఆయాసం,గ్యాస్ ట్రబుల్కు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ ఉచిత మెడికల్ క్యాంపులో 60 మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కిరాణా మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు కిషోర్ కుమార్,శైలేష్ కుమార్, జి.శ్రీనివాసరావు,మద్దాల మారుతీ ప్రసాద్,హాస్పిటల్ సిబ్బంది నబీ,రాణి, శేషారత్నం పాల్గొన్నారు.

గొట్టిపాటిని కలిసిన బెంగళూరు టీడీపీ ఫోరం సభ్యులు

విశాలాంధ్ర - బల్లికురవ : అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ను ఆదివారం బెంగళూర్ టిడిపి ఫోరం సభ్యులు చిలకలూరిపేటలోని గొట్టిపాటి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల బిటిఎఫ్ సభ్యులు ముద్రించి తెదేపా జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆవిష్కరించిన ది డికేడ్ ఆఫ్ అన్సంమెడ్ రెస్పాన్సిబిలిటీ పుస్తకాన్ని గొట్టిపాటికి అందజేశారు. ఈ సందర్భంగా గొట్టిపాటి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ హయాంలో నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఐటి పరిశ్రమ అభివృద్ధి చెందిందని గ్రామీణ ప్రాంతంలోని యువకులకు ఉన్నత చదువులకు ప్రోత్సాహం ఇస్తూ వారిని ఐటి ఉద్యోగులుగా చేశారన్నారు. ఐయాం విత్ చంద్రబాబు అంటూ ముందుకు వచ్చి తెలుగుదేశం పార్టీ పిలుపునిచ్చిన అన్ని కార్యక్రమాలకు మద్దతు తెలిపి కేసులకు భయపడక అదరక,బెదరక చూపించిన తెగువ మరువలేనిదని కొనియాడారు.

వైఎస్సార్ ఆసరా పంపిణీ

విశాలాంధ్ర-ఒంగోలు : మాజీ మంత్రివర్యులు ఒంగోలు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాస్ రెడ్డి ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన వైయస్సార్ ఆసరా నాలుగోవ విడత సంబరాలు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలినేని మాట్లాడుతూ ఎన్నికలప్పుడు డ్వాక్రా అక్క చెల్లెమ్మలకు జగన్మోహన్ రెడ్డి డ్వాక్రా పొదుపు రుణాలను విడతల వారీగా అన్నిటిని మాఫీ చేస్తానని హామీ ఇచ్చారని ఆ హామీ నిలబెట్టుకుంటూ విడతల వారీగా వారి వారి అకౌంటులకు జమ చేస్తూ అక్క చెల్లెమ్మల నమ్మకాన్ని సంపాదించగలిగారని తెలియజేశారు. గత లితెలుగుదేశంలి ప్రభుత్వం డ్వాక్రా అక్కచెల్లెళ్లకు పూర్తి రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి చంద్రబాబు నాయుడు ఆహామీని నిలబెట్టుకోలేకపోయారని పైసా కూడా రుణమాఫీ చేయలేదని తెలియజేశారు. ఒంగోలు నియోజక వర్గంలో ఇళ్ల స్థలాల పంపిణీ కార్యక్రమం ఇంత ఆలస్యం అవటానికి ప్రధాన కారణం లితెలుగుదేశంలి లిపార్టీలి మనం ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇంటి స్థలం ఇవ్వటానికి సిద్ధం చేసిన స్థలం పై కోర్టుకు వెళ్లి నిరుపేదలకు ఇంటి స్థలం ఇవ్వకుండా అడ్డుపడ్డారని తెలియజేశారు. ఎంతమంది అడ్డు వచ్చినా రేపు నెలలో ఇంటి స్థలం లేని ప్రతి ఒక్కరికి ఇంటి స్థలం మంజూరు చేస్తామని స్థల సేకరణ కొరకు జగన్మోహన్ రెడ్డి రూ. 231 కోట్లు సాంక్షన్ చేశారని ఇందుకు జగన్మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నియోజక వర్గంలో ఎప్పటినుంచో నీటి సమస్య ఉందని ఆ నీటి సమస్యను తీర్చమని జగన్మోహన్ రెడ్డి ని అడగ్గా రూ.350 కోట్ల రూపాయలు సాంక్షన్ చేశారని వాటికి సంబంధించి టెక్నికల్ సాంక్షన్ కూడా పూర్తయిందని రానున్న ఏడు ఎనిమిది నెలల కాలంలో గత 60 సంవత్సరాల నుండి ఏవైతే పాత పైపులైన్ల వలన సక్రమంగా నీరు రాక ఇబ్బంది పడుతున్నారో వాటి స్థానంలో కొత్త పైపులైన్లు వేసి ప్రతి కుటుంబానికి ప్రతిరోజు నీరు ఇచ్చే విధంగా చేస్తానని అక్క చెల్లెమ్మలకు హామీ ఇస్తున్నానని తెలియజేశారు.ఎవరైనా పేద బడుగు బలహీన వర్గాలు నిరుపేదలు ఇబ్బందులు పడుతుంటే వచ్చి తనను కలవచ్చని, వారికి ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తానని పేరుపేరునా ప్రతి ఒక్కరికి తెలియజేస్తున్నానని తెలియజేశారు.

ఎయిడెడ్ ఉపాధ్యాయులకు పీఎఫ్ నంబర్ కేటాయించాలి

- టీచర్స్ గిల్డ్ డిమాండ్

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రభుత్వంలో విలీనమైన ఎయిడెడ్ ఉపాధ్యాయులకు పిఎఫ్ నంబర్ కేటాయించాలని ఏపిటిజి నాయకులు డిమాండ్ చేశారు. సంఘ కార్యాలయంలో ఆదివారం సమవేశం నిర్వహించారు. ఏపిటిజి నాయకులు మాట్లాడుతూ జీవో నెంబర్ 50 ప్రకారం ఆస్తులతో సహా మరియు ఉపాధ్యాయుల మాత్రమే ప్రభుత్వ పాఠశాలలకు కౌన్సిలింగ్ ద్వారా జిల్లా పరిషత్ మండల పరిషత్ మున్సిపల్ పాఠశాలల్లో చేరారన్నారు. 23మార్చి 2022 లో 123 మంది మార్చి 22.2023 లో 12 మంది ఆగస్టు 17 2023 లో 30 మంది ఎయిడెడ్ ఉపాధ్యాయులు ప్రభుత్వంలో విలీనమయ్యారన్నారు. వీరితోపాటు 50 మంది ఆస్తులతో సహ ఎయిడెడ్ పాఠశాలలను ప్రభుత్వానికి స్వాధీనం చేశారన్నారు. వీరు మొత్తము 215 మంది వీరికి జిల్లా విద్యాశాఖ అధికారి ప్రొసీడింగ్ ఇచ్చి పది రోజులైనా జడ్పీ సీఈఓ కార్యాలయ సిబ్బంది అప్లికేషన్ తీసుకొనుటకు జాప్యం చేస్తున్నారన్నారు.కనుక జడ్పీ సీఈఓ వెంటనే స్పందించి వీరికి పీఎఫ్ అకౌంట్ ఓపెన్ చేయాలని కోరారు.ఈసమావేశంలో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే వెంకట్రావు ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావుకు పితృవియోగం

- **ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీలో సభ్యుడిగా కొనసాగిన వెంకట స్వామి**
- **నివాళులర్పించిన సీపీఐ జిల్లా నాయకులు**

విశాలాంధ్ర-ఒంగోలు : సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు తండ్రి వి వెంకట స్వామి (96) ఆకస్మికంగా శనివారం హైదరాబాద్లో మృతి చెందారు. ఆయన అంత్యక్రియలను ఆదివారం ప్రకాశం జిల్లాలోని ఆయన స్వగ్రామం కెల్లంపల్లిలో నిర్వహించారు.ఈసందర్భంగా వెంకట స్వామి పార్థీవ దేహానికి సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ, మాజీ కార్యదర్శి ఎం వెంకయ్య, నాయకులు వడ్డే హనుమారెడ్డిలు నివాళులు అర్పించి, వి శ్రీనివాసరావు కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. వెంకట స్వామి సీపీఐ సభ్యుడిగా కొనసాగారు.ఆయన కుమారుడు వి శ్రీనివాసరావు నెల్లూరులో చదువుకునే సమయంలో ఎస్ఎఫ్ఐలో పనిచేసి సిపిఎంలో కొనసాగటంతో వెంకట స్వామి పార్టీ పట్ల మౌనం దాల్చారు. వెంకట స్వామి సానికొమ్ము కాశిరెడ్డి, వీరాస్వామిరెడ్డి, గుజ్జుల యలమందారెడ్డి తో కలిసి పనిచేసిన వ్యక్తి. సానికొమ్ము కాశిరెడ్డిని పొదిలి తాలుకా సిపిఐ కార్యదర్శిగా ఎన్నుకోవటంలో కీలక పాత్ర పోషించారు. మంచి వ్యక్తిగా గ్రామ మొత్తం వెంకట స్వామిని సర్పంచ్గా ఎన్నుకున్నారు. అంతే కాకుండా గ్రామస్తులకు వెంకట స్వామి ఆర్ఎంపిగా అనేక సేవలు అందించారు.

ఏపీకి దళిత సీఎం కావాలి

వడ్లమూడి కృష్ణ స్వరూప్

విశాలాంధ్ర - చీరాల : బడుగుల జీవితాల్లో వెలుగులు నిండాలంటే ఏపీకి దళిత సీఎం రావాలని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూడి కృష్ణ స్వరూప్ అన్నారు. శనివారం సాయంత్రం చీరాల గడియార స్తంభం సెంటర్లో దళిత బహుజన పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ సందేశ యాత్ర నిర్వహించారు. కృష్ణ స్వరూప్,దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ జిలానీ,ప్రజా వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు గుమ్మడి ఏసురత్నంలు మాట్లాడుతూ స్వతంత్ర దేశంలో నేటికి బడుగు బలహీనవర్గాలపై దాడులు జరుగుతున్నాయన్నారు. రాజ్యాంగాన్ని అమలు చేయాల్సిన రాజకీయ పార్టీలు చట్టాలను అతిక్రమిస్తున్నారని మైనార్టీ వర్గాల ప్రజలకు రక్షణ కరువైందన్నారు. అంబేద్కర్ చెప్పినట్లుగా మెజారిటీ వర్గాల ప్రజలు తమ ఓటు తామే వేసుకొని రాజ్యాధికారాన్ని సాధిద్దామన్నారు. రాష్ట్రంలో రెండు సామాజిక వర్గాల నాయకులు మాత్రమే పరి పాలిస్తున్నారని బడుగుల జీవితాల్లో వెలుగులు నింపాలంటే దళితులు ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలన్నారు. దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు డివిఎన్ రాజు,పార్టీ రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు దాసరి అన్నపూర్ణ,పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు దాసరి రామచంద్రరావు, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు గుమ్మడి మహలక్ష్మి, మాల మహనాడు రాష్ట్ర అధ్యక్షుడు బండి ఈశ్వర్,డిబిపి ఏపి మైనార్టీ అధ్యక్షుడు షేక్ మాబు, దళిత బహుజన పార్టీ మండ లాధ్యక్షుడు షేక్ బుజ్జి,షేక్ అబ్దుల్ పాల్గొన్నారు.

ఎస్టీయూ సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-చీమకుర్తి: ఒంగోలులోని నారాయణ పబ్లిక్ స్కూల్ ఆవరణలో ఎస్.టి.యు.చీమకుర్తి మండల సర్వసభ్య సమావేశం జరిగింది. నూతన కమిటీని ఎన్నుకునే సందర్భంగా రాష్ట్ర బాధ్యులుగా ఉన్నటువంటి వెంగల్ రెడ్డి అలాగే రాష్ట్ర కౌన్సిలర్ గా ఉన్నటువంటి చల్లా శ్రీనివాసరావు జిల్లా ఆర్థిక కార్యదర్శి నరసింహారెడ్డి సమక్షంలో కార్యక్రమం జరిగింది. వారు పలు విషయాల గురించి యూనియన్ బాధ్యతల గురించి వచ్చినటువంటి సభ్యులతో కూలంకషంగా చర్చించడం జరిగింది.నూతనంగా ఎన్నుకునేటువంటి కమిటీకి వారు పూర్తి సహకారం అందిస్తామని ఎలాంటి ఇబ్బందులు లేకుండా సంఘాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని వారు కోరుకుంటూ నూతన కమిటీకి అభినందనలు తెలియజేయడం. జరిగింది నూతన కమిటీలో చీమకుర్తి మండల ఎస్టీయూ శాఖ అధ్యక్షునిగా కే. శ్రీనివాసరావు తెలుగు జడ్పీహెచ్ఎస్ పల్లామల్లి ప్రధాన కార్యదర్శి షేక్ ఖాదర్ బాషా,ఎస్టీటీ ఆర్ ఎల్ పురం అలాగే ఆర్థిక కార్యదర్శిగా డి.రమణయ్య ఇంగ్లీషు నాయుడుపాలెం ప్రధానంగా ఎన్నుకోవడం జరిగింది అలాగే జిల్లా కౌన్సిలర్స్ గాడి.నాగయ్య ఎస్.కె.మ్యాచ్ దేవరపాలెంఆర్. శ్రీధర్,పి. మల్లేశ్వరి, జి.సి.హెచ్.ఎల్లయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

ఆదినారాయణ కుటుంబ సభ్యులను పరామర్శించిన టీడీపీ నాయకులు

విశాలాంధ్ర - ముండ్లమూరు : మండలంలోని పోలవరం గ్రామానికి చెందిన టిడిపి నాయకులు గంగినేని ఆదినారాయణ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. ఆదివారం దశ దిన కర్మకు హాజరై గంగినేని కుటుంబ సభ్యులను దర్శి నియోజకవర్గ జనసేన నాయకులు గరికపాటి వెంకట్, టిడిపి నాయకులు పమిడి రమేష్‌లు పరామర్శించారు. దీంతో సమాచారం తెలుసుకున్న ఇరువురు నాయకులు పోలవరం గ్రామానికి చేరుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అధైర్య పడవద్దని కుటుంబ సభ్యులకు తెలిపారు. గంగినేని ఆదినారాయణ మరణం టిడిపికి తీరనిలోటని తెలిపారు. టిడిపి పార్టీ అభివృద్ధికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. మండల టిడిపి అధ్యక్షులు కూరపాటి శ్రీనివాసరావు, టిడిపి ఒంగోలు పార్లమెంటు అధికార ప్రతినిధి కొర్రపాటి బుచ్చిబాబు, మాజీ సర్పంచి మాలెంపాటి మల్లికార్జున, మాజీ ఎంపీటీసీ పరుచూరి అంజయ్య, పరుచూరి తిరుపతి రాయుడు, రావెళ్ల శ్రీనివాసరావు, మాలంపాటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వివేకానంద పాఠశాల వార్షికోత్సవం

విశాలాంధ్ర -వినుకొండ : స్థానిక వివేకానంద పాఠశాల 36వ వార్షికోత్సవంలో భాగంగా ఆదివారం పట్టణంలోని గంగినేని గార్డెన్స్ లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పల్నాడు జిల్లా ఉప విద్యాశాఖ అధికారి వేణుగోపాల్ రావు(డి.ఈ.ఓ) పాల్గొన్నారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే మంచి నడవడిక స్నేహాలు మనం ఉండే పరిసరాలను బట్టి స్నేహితులను బట్టి వారి ప్రవర్తన భవిష్యత్తు ఆధారపడి ఉంటుందన్నారు. స్వామి వివేకానందుని మహాత్మా గాంధీ వంటి వారి జీవిత చరిత్రలు చదవడం ద్వారా యువత ఆలోచన విధానంలో మార్పులు వస్తాయని, మంచి పౌరులుగా ఎదుగుతారన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు వివిధ నృత్య ప్రదర్శనలు సాంస్కృతి కార్యక్రమాలు ఫ్యాషన్ షోలు నిర్వహించారు. అనంతరం ముఖ్య అతిథుల చేతుల మీదగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వివేకానంద విద్య సంస్థల చైర్మన్ సయ్యద్ రఫీక్ ఉన్నారు.

ప్రజలకు, కార్యకర్తలకు ఎప్పుడూ అండగా ఉంటా

■ కనిగిరి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

విశాలాంధ్ర-పామూరు: నియోజకవర్గ ప్రజలను ఎల్లప్పుడూ కంటికి రెప్పలా కాపాడు కుంటూ అండగా ఉంటానని కనిగిరి మాజీ శాసనసభ్యులు, టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని కోడిగుంపల గ్రామంలో ఆత్మీయుల సమావేశం జరిగింది. సమావేశంలో ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అవినీతి, అరాచక, విధ్వంసిక పాలన సాగుతున్నదన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఏ వర్గానికి మేలు జరగలేదన్నారు. ఇప్పుడు ఎన్నికలు జరిగిన వైసీపీ ప్రభుత్వాన్ని ఓడించేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో రాష్ట్ర అభివృద్ధితో పాటు అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. కనిగిరి నియోజకవర్గంలో గత నాలుగున్నర సంవత్సరముల వైసిపి పాలనలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. నియోజకవర్గంలో వైసీపీ నుండి తెలుగుదేశం పార్టీలోకి వలసలు ప్రారంభమయ్యాయన్నారు. పాత కొత్త నాయకుల సమిష్టి కృషితో 2024 ఎన్నికల్లో నా విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా బొట్లగూడూరు పంచాయతీ పరిధిలో టిడిపి రాష్ట్ర నాయకులు కోటపాటి జనార్దన్ రావు ఆధ్వర్యంలో రఘునాధపురం, కొత్తపల్లి గ్రామాలలో 40 కుటుంబాలు తెలియజేసిన పార్టీలో చేరగా పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఉగ్ర నరసింహారెడ్డి ఆహ్వానించారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు ఏలూరు వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ బొల్లా నరసింహారావు చౌదరి

మండల రైతు సంఘం అధ్యక్షులు మన్నం రమణయ్య, టిడిపి జిల్లా కార్యదర్శి సయ్యద్ అమీర్ బాబు, అడిసుమల్లి ప్రభాకర్ చౌదరి, ఇర్రి కోటిరెడ్డి, దేవరపు మాల్యాద్రి, కోట చిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రచారాన్ని ప్రారంభించిన మేరుగ నాగార్జున

విశాలాంధ్ర - చీమకుర్తి: చీమకుర్తి మండలం చంద్రపాడు గ్రామంలో సందర్భాలు గ్రామంలో వైసీపీ ప్రచార కార్యక్రమాన్ని మంత్రి మేరుగ నాగార్జున ప్రారంభించగా వీరితోపాటు జిల్లా పరిషత్ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. వీరు మొట్టమొదటిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మరియు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహాలకు పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ మన నియోజకవర్గ ఇన్చార్జిగా మన ప్రియతమ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారి ఆలోచనలకు అనుగుణంగా మన నియోజకవర్గానికి ఇన్చార్జిగా వచ్చిన మేరుగ నాగార్జునను మనమందరం కలిసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని జగనన్న అందించిన సంక్షేమ ఫలాలు అందిన ప్రతి కుటుంబం గుర్తుంచుకోవాలని, జగన్మోహన్ రెడ్డికి ఓటు వేయాలన్న జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా చూడాలన్న మన సంక్షేమ పథకాలు కొనసాగించాలన్న మన నియోజకవర్గ మెరుగు నాగార్జునని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ

కార్యక్రమంలో జడ్పిటిసి వేమా శ్రీనివాసరావు చీమకుర్తి మండల టౌన్ వైసీపీ ప్రెసిడెంట్ క్రిష్ణిపాటి శేఖర్ రెడ్డి, మండల వైసీపీ నాయకులు గ్రామ వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మాల మహానాడు గిద్దలూరు నియోజకవర్గ కమిటీ ఎంపిక

విశాలాంధ్ర - బేస్తవారిపేట : మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి. చెన్నయ్య ఆదేశాల మేరకు ప్రకాశం జిల్లా గిద్దలూరు నియోజకవర్గం కమిటీని ఆదివారం స్థానిక మాలమహానాడు కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు మంచా సాయి ఆధ్వర్యంలో ఏర్పాటుచేశారు. గిద్దలూరు నియోజక ఉపాధ్యక్షునిగా దార్ల సురేష్ కుమార్, గిద్దలూరు నియోజకవర్గ యూత్ ప్రెసిడెంట్ గుల్ల సంపత్ కుమార్, మండల గౌరవాధ్యక్షుడు గోన పుల్లయ్య, బేస్తవారిపేట మండల ఉపాధ్యక్షుడు నూలి వెంకటేశ్వర్లు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దార్ల అశోక్ కుమార్, మండల యూత్ ప్రెసిడెంట్ మల్లికార్జున, సింగరపల్లె గ్రామ అధ్యక్షుడు చంద్రమోహన్ లను నియమించడం జరిగింది. ఈ సందర్భంగా మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్ముతోటి పోలు మాట్లాడుతూ మాల మహానాడు అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.

అనంతరం నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేస్తామని కమిటి సభ్యులు తీర్మానం చేశారు. ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కమిటిని ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపాటి భాస్కర్, పల్నాడు జిల్లా అధ్యక్షులు రాయని చిన్నా, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మెగా డీఎస్సీ ప్రకటించాలి : ఎస్టీయూ

విశాలాంధ్ర-చిలకలూరిపేట: రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మెగా డీఎస్సీ 2024 ప్రకటించి, నిరుద్యోగ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలనీ ఎస్టీయూ డిమాండ్ చేస్తోందని జిల్లా ప్రధాన కార్యదర్శి యూ చంద్ర జిత్ యాదవ్ అన్నారు. ఎస్టీయూ (రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం) చిలకలూరిపేట ప్రాంతీయ శాఖల సమావేశం ఏరియా కార్యదర్శి వినుకొండ అక్కయ్య అధ్యక్షతన ఆదివారం నిర్వహించడం జరిగింది. రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి కే కోటేశ్వర రావు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యదర్శి పోటు శ్రీనివాసరావు మాట్లాడుతూ మున్సిపల్ ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు నిర్వహించడానికి యూనిఫైడ్ సర్వీస్ రూల్స్ ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. 12వ పీఆర్సీలో భాగంగా 30శాతం ఐఆర్ ఉద్యోగులు ఉపాధ్యాయులకు ప్రకటించాలని డిమాండ్ చేశారు. కస్తూరిబాగాంధీ బాలికా విద్యాలయాలు ఉపాధ్యాయినీలకు కనీస వేతన చట్టం అమలు చేయాలనీ, ఆదర్శ పాఠశాలలను విద్యాశాఖ లో విలీనం చేసి జీతాలు 010 హెడ్ ద్వారా చెల్లించాలనీ అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఉపాధ్యాయులకు అపరిష్కృతంగా ఉన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేయడం జరిగింది.

సమావేశంలో జిల్లా జిల్లా కార్యదర్శి వినుకొండ అక్కయ్య, పట్టణ అధ్యక్షుడు మేకల కోటేశ్వరరావు, కార్యదర్శి షేక్ జామీర్ బాషా, బొంత రవి కుమార్, మస్తాన్ వలి, వేంకటేశ్వర రావు, సతీష్, కోటేశ్వరరావు, శ్రీనివాసరావు. నాగూర్ వలి, మక్బూల్ బాషా, దుర్గా ప్రసాద్. యన్ కాలేషా, చావలి మల్లేశ్వరరావు, హనుమంతు నాయక్, అన్ని మండలాల పట్టణ ఎస్టీయూ నాయకులు పాల్గొన్నారు. అనంతరం వార్షిక కౌన్సిల్ ఎన్నికలు జరిగాయి. మూడు మండలాలు పట్టణానికి సంబంధించి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

వైసీపీ కార్యకర్తలు అధైర్య పడొద్దు

- పార్టీని వీడొద్దు... రానున్నవి మంచి రోజులు
- ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ప్రతి రోజు వందలాదిగా వైఎస్ఆర్సీపీ కార్యకర్తలు పార్టీలు మారుతున్న వైసీపీ కార్యకర్తలకు భరోసా ఇచ్చి అరికట్టే చర్యలు చేపట్టకపోవడం బాధాకరం అని కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు తెలిపారు. బాపట్లలో ఆదివారం మీడియాతో తాండ్ర మాట్లాడుతూ నియోజకవర్గంలో శనివారం పడమర బాపట్లలోని సుబ్బారెడ్డిపాలెం నుండి అదేవిధంగా బాపట్ల మండలంలోని పూండ్ల,ఈతేరు,భర్తిపూడి మొదలగు గ్రామాల నుండి చాలా మంది వైసీపీ నాయకులు కార్యకర్తలు వైసీపీనీ వీడి తెలుగుదేశం పార్టీలో చేరడం బాధాకరమన్నారు. ఈ స్థాయిలో వైసీపీని వీడి టీడీపీలోకి వెళుతున్నా పార్టీ మారటానికి గల కారణాలు అన్వేషించకుండా మౌంగా ఎందుకు ఉండటం ఆవేదన కలిగిస్తుందన్నారు. పార్టీ మారే వారికి బరోసా ఇవ్వడం ,కార్యకర్తలలో మాట్లాడక పోవడం వెళితే వెళ్లని అనే ధీమాతో బాపట్లలో వైసీపీ నాయకులు, ఎమ్మెల్యే ఉండటం బాధకరం అన్నారు. అధికారం ఉన్నంత కాలం వైసీపీలో ఉండి ఎన్నికల సమయంలో సీఎం జగన్‌కు అండగా నిలవాల్సిన పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీని వీడటం సరైన విధానం కాదని పునరాలోచన చేసుకోవాలన్నారు. నియోజకవర్గంలో పార్టీ నాయకులకు, కార్యకర్తలకు సరైన భరోసా ఇచ్చే వారు లేక పార్టీ మారుతున్నారా లేక ఇంకా ఏమైనా స్థానికంగా వేరే సమస్యల వలన పార్టీలు మారుతున్నారా అనే విషయం తెలుసుకొని అరికట్టే చర్యలు పార్టీ పెద్దలు త్వరగా తీసుకోకపోతే భవిష్యత్తులో ఇబ్బంది పడాల్సి ఉంటుందన్నారు. నియోజకవర్గంలో రాబోవు రోజుల్లో వైసీపీ నాయకులకు కార్యకర్తలకు మంచి రోజులు వస్తాయని ఎవరు అధైర్య పడి పార్టీనీ వీడి వెళ్ళోద్దు అని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఎవరైనా కార్యకర్తలకు అవసరం ఉంటే తన వంతు సహాయం చేయటానికి ఎప్పుడు ముందు ఉంటానని తాండ్ర సాంబశివరావు తెలిపారు.

ఎమ్మెల్యే బొల్లాపై పరోక్ష విమర్శలు

విశాలాంధ్ర -వినుకొండ : పల్నాడు జిల్లా వినుకొండ రాజకీయాల్లో కీలక పరిణామం. మాజీ ఎమ్మెల్యే వైసీపీ ముఖ్య నేత మక్కెన మల్లికార్జునరావు వైసీపీని వీడడం ఖాయమన్న సంకేతాలు కనిపిస్తున్నాయి. మక్కెన మల్లికార్జున రావు వినుకొండ పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు తీరుపై ఆయన అసహనముతో ఉన్నట్లు మక్కెన పరోక్షంగా స్పష్టం చేయడమే కాకుండా.. ఒంటెద్దు పోకడ పనికిరాదంటూ నియోజకవర్గంలో కక్షలు కార్పన్యాలను రెచ్చగొట్టే విధంగా ప్రవర్తించొద్దని వినుకొండ లో ఎప్పుడు రౌడీయిజం లేదని పరోక్షంగా ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు తీరును ఆయన ఎండగట్టారు. వ్యక్తిగత విమర్శలు చేయనంటూనే వినుకొండ నియోజకవర్గం అభివృద్ధి అంతా తానే చేశారన్న ధోరణి పనికిరాదంటూ బొల్లా ను ఉద్దేశించి ఘాటుగా వ్యాఖ్యానించారు. ఇప్పటివరకు వినకొండకు ఎమ్మెల్యేలుగా పనిచేసిన పదిమందిలో తాను ఒకడినని తన హయాంతో పాటు అందరూ ఎమ్మెల్యేల సహకారంతోని వినుకొండ అభివృద్ధి పదంలో నడుస్తుందని చెప్పిన మక్కెన తన హయాంలో జరిగిన అభివృద్ధిని మీడియా సమక్షంలో వివరించారు. ఎన్నికలు సమీపిస్తుండడంతో కీలక నిర్ణయం తీసుకునే దిశగా అడుగులు వేస్తున్నానని కచ్చితంగా 2024 ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నట్లు వెల్లడించారు. అభిమానులు తన అనుచరులతో చర్చించి త్వరలోనే తన నిర్ణయాన్ని ప్రకటిస్తానని మక్కెన స్పష్టం చేశారు. అలాగే ప్రస్తుతం వరకు . పదిమంది ఎమ్మెల్యేలుగా పనిచేశారని వీరిలో కొందరు రెండుమార్లు ఎమ్మెల్యేలుగా ప్రజా సేవ చేసి వినుకొండ ప్రాంతాన్ని ఎంతో అభివృద్ధి చేశారని మక్కెన అన్నారు. ప్రధానంగా స్వాతంత్ర సమరయోధులు కమ్యూనిస్టు ఉద్యమ నేత పులుపుల వెంకట శివయ్య. వినుకొండ సర్పంచిగా రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి మంచి పేరు తెచ్చుకోవటంతో పాటు వినుకొండ ప్రాంతాన్ని ఎంతో అభివృద్ధి చేశారన్నారు. అలాగే గుర్రం జాషువా ఎమ్మెల్సీగా. ఎమ్మెల్యేలుగా నలబోలు గోవిందరాజులు. భవనం జయప్రద. గంగినేని వెంకటేశ్వరరావు. అవు దారి వెంకటేశ్వర్లు, నన్నపనేని రాజకుమారి,, వీరపనేని ఎలమందరావు. తర్వాత తాను . జీవి ఆంజనేయులు. ఎమ్మెల్యేలుగా పనిచేసే వినుకొండ ప్రాంతాన్ని ఎంతో అభివృద్ధి చేశారన్నారు. అయితే నేడు ప్రజా ప్రతినిధి నాలుగేళ్లుగా నాలుగు పనులు చేసి. తానే అంతా అభివృద్ధి చేస్తున్నానని, గత ఎమ్మెల్యేలు ఎవరు అభివృద్ధి చేయలేదని మాట్లాడటం సరైన పద్ధతి కాదన్నారు. ఏ ప్రజా ప్రతినిధికైనా అహంకారం అహంభావం మంచిది కాదని. వ్యక్తిగత దూషణలు చేయటం ప్రస్తుత ప్రజా ప్రతినిధి అహంకారానికి అద్దం పడుతుందని మక్కేన ఘాటుగా విమర్శించారు. వైయస్సార్ హయాంలో 2004 నుండి 2009 వరకు తాను ఎమ్మెల్యేగా పనిచేశానని. నియోజకవర్గంలో అన్ని మండలాల ప్రజా ప్రతినిధులను. వామపక్ష పార్టీల నేతలను. అందరం కలిసి మెలిసి వినుకొండను ఎంతో అభివృద్ధి చేశామన్నారు.వినుకొండ పట్టణంలో కమ్యూనిస్టులతో కలిసి ఎంతో అన్యోన్యంగా ఉంటూ అభివృద్ధి పనులతో ఈ నాలుగు ఏళ్లుగా ముందుకు సాగామన్నారు. ఎటువంటి మత ఘర్షణలకు తావు లేకుండా నలభై ఏళ్లుగా. వినుకొండ పట్టణం ఎంతో ప్రశాంతంగా ఉందని. అయితే నేడు ప్రస్తుత ప్రజాప్రతినిధి నోటి దురుసు విధానం. అహంకార ధోరణితో రెచ్చగొడుతూ పట్టణాన్ని అల్ల కల్లోలం చేస్తున్నాడని అన్నారు.

జగన్‌రెడ్డిని ఓడించేందుకు జనం సిద్ధం: జీవీ

విశాలాంధ్ర -వినుకొండ : జగన్‌రెడ్డి అహంకారానికి, వైసీపీ అరాచక పాలనకు చరమగీతం పాడి రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు కార్మికులు, కర్షకులు, ప్రభుత్వ ఉద్యోగులు అన్ని వర్గాలు సిద్ధమయ్యారని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో యుద్ధం మొదలైందని కురుక్షేత్ర ధర్మ యుద్ధంలో టీడీపీ జనసేన సంయుక్తంగా విజయం సాధిస్తుందని అన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని ఇలాంటి పార్టీ అవసరం లేదని ప్రజలు నిర్ణయానికి వచ్చారన్నారు. ప్రజలపై కొత్త పనులు భారం మోపి ప్రజల రక్తాన్ని జలగల పీల్చారని ఆయన విమర్శించారు. టిడిపి పాలనలో లేని అప్పులు నేడు రాష్ట్రం అప్పల హుబీలో కూరుకుపోయి ఇన్ని కష్టాలు ఎందుకు వచ్చాయి అనేది ప్రజల ఆలోచిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో వైసీపీ బాధితులు రైతులు, నిరుద్యోగులు, మహిళలు టిడిపికి స్టార్ క్యాంపెనర్లు అని అన్నారు. రూ.200లు ఉన్న విద్యుత్ బిల్లులు ఎప్పుడు ఐదు రెట్లకు పెంచి దోచుకుంటున్నారని అన్నారు. మద్యం, నిత్యవసర వస్తువులు ధరలు, ఆర్టీసీ బస్సులు చార్జీలను పెంచుతూ ప్రజలను దోపిడీ చేశారని , టిడిపి పాలనలో అందరికీ ఉచితంగా ఇచ్చిన ఇసుక నేడు సామాన్యులకు అందనంత ధరకు చేరిపోయి వైసిపి ఇసుక దోపిడీ చేస్తుందని అన్నారు. వైసిపి అసమర్థపాలనతో అప్పులు పెరిగి వాటికి వడ్డీలు భారంగా పెరిగి ఆ భారం ప్రజలపై పడుతుందన్నారు. జగన్ రెడ్డి భూ సర్వే చేసి ప్రజల భూములను లాక్కోవాలని పథకం వేశాడని విమర్శించారు. జగన్ రెడ్డి సీట్లను అభ్యర్థులకు ప్రకటిస్తుంటే అభ్యర్థులు మాత్రం వైసిపిని వదిలిపెట్టి పోతున్నారని అన్నారు. ఇప్పటికే ఆరుగురు ఎమ్మెల్యేలు నలుగురు ఎంపీలు వైసీపీని వదిలి వెళ్లారని రానున్న ఎన్నికల్లో ఈ వైకాపా ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలిపేందుకు ప్రజల సిద్ధమయ్యారని తెలిపారు.

అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం

విశాలాంధ్ర- పెదకూరపాడు: మండల పరిధిలోని గారపాడు, జలాలపురం, బలుసుపాడు, పెదకూరపాడు గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చెక్‌డాం, సిసి రోడ్లు, రైతు భరోసా కేంద్రాలు, నూతన సచివాలయాలను ఆదివారం ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ప్రారంభించారు. పెదకూరపాడు మండలం జలాలపురం గ్రామంలో రూ.75 లక్షల విలువైన అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ప్రారంభి ంచారు. గ్రామంలో రూ.35 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం, రూ.21.80 లక్షలతో నిర్మించారు.

నూతన దంపతులకు గాదె ఆశీస్సులు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : పట్టణంలోని కమ్మ కళ్యాణ మండపంలో ఆట్ల శ్రీనివాసరెడ్డి, ఆట్ల పద్మజా రెడ్డిల కుమారుడు శశి-సంజుల వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నియోజకవర్గ నాయకులు గాదె మధుసూదన రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అల్లం గోపికృష్ణ, జిట్టా శ్రీనివాసరావు పఠాన్ అజీమ్ ఖాన్,గోవతోటి విజయ్,భోగిరెడ్డి రమేష్ రెడ్డి తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

సెంటినరీ బాప్టిస్ట్ సీయోను దేవాలయ నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : సెంటినరీ బాప్టిస్ట్ సీయోను దేవాలయ చర్చి నూతన కమిటీ ఎన్నిక ఆదివారం నిర్వహించామని నూతన కమిటీ సెక్రెటరీ జె. క్రిష్టఫర్ తెలిపారు. ఈ సందర్భంగా క్రిష్టఫర్ మాట్లాడుతూ 2024-2025 నూతనంగా ఏర్పాటు చేసిన కమిటీలో జాయింట్ సెక్రెటరీగా జి. ఎలీషా రావు, ట్రెజరర్ ఏ. ప్రసన్న కుమార్, కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగిందన్నారు. స్త్రీల సమాజ నూతన కమిటీ సెక్రెటరీ డి. సుకన్యదేవి, జాయింట్ సెక్రెటరీ టి. కమల లత, ట్రెజరర్ సిహెచ్. జాస్మిన్, నూతనంగా ఎన్నిక చేసామన్నారు.అనంతరం స్థానిక సంఘకాపరి రెవరెండ్ పవిత్ర కుమార్ నూతనంగా ఎన్నుకోబడిన కమిటీ వారిచేత ప్రమాణం చేయించి ఆశీర్వదించారు.

అవ్వా తాతలకు అండగా కోన ట్రస్టు

విశాలాంధ్ర - బాపట్ల : నియోజకవర్గంలో అవ్వా తాతలకు అండగా కోన చారిటబుల్ ట్రస్టు సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా నియోజకవర్గంలో ప్రభుత్వం పింఛన్ తీసుకుంటున్న ప్రతి అవ్వాతాతలకు దుప్పట్లను పంపిణీ చేస్తుంది. బాపట్ల మండలంలోని కంకటపాలెం గ్రామంలో ఎమ్మెల్యే కోన రఘుపతి సతీమణి కోన రమాదేవి ఆదివారం దుప్పట్లు పంపిణీ చేసింది. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ ప్రజల సేవ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కోన కుటుంబం పని చేస్తుందని ప్రజల సేవలో కోన కుటుంబ జీవితం కోనసాగాలని దశాబ్ధాలుగా సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో మరింతగా సేవ చేయనున్నట్లు ఆమె చెప్పారు. రాబోవు ఎన్నికల్లో కోన రఘుపతిని మీ కుటుంబీకుడిగా అక్కున చేర్చుకుని గెలిపించాలని అభ్యర్ధించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చినపోతుల హరిబాబు, మండల కన్వీనర్ కోకి రాఘవరెడ్డి, పార్టీ నాయకులు ఉన్నారు.

టీడీపీని గెలిపించాలి

విశాలాంధ్ర - చీరాల రూరల్ : 2024లో జరుగనున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేసి చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చేసుకోవాలని ఇంఛార్జి ఎం.ఎం కొండయ్య అన్నారు.తెదేపా కార్యాలయంలో బెంగళూరు తెదేపా ఫోరం ఎల్లో ఆర్మీ ప్రతినిధులతో మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల విజయమే ధ్యేయంగా కృషి చేయాలన్నారు. ప్రతినిధులు స్పందిస్తూ సంపద సృష్టికర్త, అభివృద్ధికి బాటలు వేసే నారా చంద్రబాబు నాయుడు పరిపాలనలో రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి తెదేపా పాటుపడు తుందని అందరి సహకారంతో చీరాలలో తెదేపా విజయానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యువనాయకులు ఎం.గౌరీ అమర్ నాథ్, తెదేపా నాయకులు, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి విద్యుత్ శాఖ ప్రజాభిప్రాయ సేకరణ

విశాలాంధ్ర - చీరాల రూరల్ : విద్యుత్ శాఖ డివిజన్ కార్యాలయంలో ఏపీసీపీడీసీ ఎల్ ఆధ్వర్యంలో జనవరి 29,30,31 తేదీలలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఏపీ విద్యుత్ నియంత్రణ మండలి ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహిస్తున్నట్లు విద్యుత్ శాఖ ఈఈ జాన్ థామస్ తెలిపారు.విద్యుత్ వినియోగదారులు హాజరై విద్యుత్ రిటైల్ ధరలపై,రానున్న ఆర్థిక సంవత్సరంలో ప్రతిపాదించిన ఆర్థిక ప్రతిపాదనలపై తమ అభిప్రాయాలు తెలుపవచ్చునన్నారు.

కోన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర - కర్లపాలెం : మండలంలోని పేరలిపాడు పంచాయతీలో కోన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పింఛన్‌దారులకు సినీ రచయిత కోన వెంకట్ ఆదివారం దుప్పట్లు పంపిణీ చేశారు. తొలుత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కోన వెంకట్ మాట్లాడుతూ రాబోవు గత మూడు దశాబ్దాలుగా కోన ట్రస్టు ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేశామని మానవ మనుగడ ఉన్నంతకాలం ట్రస్టు తరుపున సేవ చేస్తామని కోన వెంకట్ తెలిపారు. మా బాబయ్ ఎమ్మెల్యే కోన రఘుపతి చేసే ప్రతి పనిలో సేవలో నిబద్ధత నిజాయితీ ఉంటుందని తెలిపారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించారని ఎంతో అభివృద్ధి చేశారని మరోసారి గెలిపించాలని కోరారు. రానున్న రోజుల్లో నా వంతుగా సాయం అందిస్తానని కోన వెంకట్ మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యారం వనజ, సర్పంచ్ కరుణ కుమారి, మార్కెట్‌యార్డు చైర్మన్ దొంతిబోయిన సీతా రామిరెడ్డి, జిల్లా కార్యదర్శి మందపాటి పరమానంద కుమార్, మండల కన్వీనర్ ఏడుకొండలు, నాయకులు పేరాల వెంకట సురేష్, మార్పు బెనర్జీ, యారం ఇస్సాకు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ ఆధ్వర్యంలో జయహో బీసీ ర్యాలీ

విశాలాంధ్ర - వేమూరు : తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న జయహో బిసి కార్యక్రమం ఆదివారం వేమూరులో నిర్వహించారు. వేమూరు నియోజక వర్గంలో రెండు రోజులు పాటు నిర్వహించే ఈ కార్యక్రమాన్ని శనివారం భట్టిప్రోలులో ర్యాలీ ప్రారంభించగా నియోజకవర్గంలోని గ్రామాల్లో తిరుగుతూ వేమూరుకు చేరింది.ఆదివారం తిరిగి వేమూరులో ఎన్టీఆర్ పుర వేదిక నుండి ప్రారంభమైన ర్యాలీ జంపని, పోతుమర్రు, మూల్పూరు, కూచిపూడి మీదుగా చుండూరు మండలంలో పర్యటించి అమర్తలూరులో ముగుస్తుందని నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు బట్టు మల్లికార్జునరావు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కనగాల మధుసూదన్ ప్రసాద్,దండే సుబ్బారావు, వాకా శేషుబాబు, షేక్ హనీఫ్,తులం రమేష్ పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర - బాపట్ల : వేగేశన ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని టౌన్ హాల్లో ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్యశిబిరానికి విశేష స్పందన వచ్చింది. చినకాకాని శంకర కంటి ఆసుపత్రి వైద్యుల సహకారంతో జరిగిన వైద్య శిబిరంలో నియోజకవర్గ వ్యాప్తంగా 700 మంది కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ మానవ శరీరంలో కన్ను అతి కీలకమైన అవయమని ప్రతి ఒక్కరం కంటి చూపు కళ్లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. వైద్య శిబిరానికి వచ్చిన రోగులకు తాగునీరు, మజ్జిగ అందజేశామని తెలిపారు. వేగేశన ఫౌండేషన్ ద్వారా మీకు సేవ చేయడం నా అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. శంకర కంటి ఆసుపత్రి, పెదకాకాని వారి సహకారం తో మా వేగేశన ఫౌండేషన్ ద్వారా సుమారు 700 మంది రోగులు పరీక్షలు చేసుకోగా వారిలో 364 మందికి ఉచితంగా కంటి ఆపరేషన్‌లకు ఎంపికైయ్యా రన్నారు. కంటి ఆపరేషన్‌లు చేయించి అవసర మైన వారికీ కళ్ళజోళ్లు ఉచితంగా పంపిణీ చేయటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాతా జయప్రకాష్‌నారాయణ, గొలపల శ్రీనివాసరావు, మద్దాల మునలయ్య, మోదుగుల శంకర్‌రెడ్డి తదితరులున్నారు.

సేవే శ్వాసగా స్నేహ క్లబ్ ఏర్పాటు

కటికల శివభాగ్యరావు

విశాలాంధ్ర - బాపట్ల : పుస్తకం లేక చదువు ఆగకూడదు - సహకారిద్దాం అనే నినాదంతో లక్షల మంది విద్యార్థుల ఉన్నత చదువులకు బంగారు భవిష్యత్తుకు స్నేహ క్లబ్ ద్వారా బాటలు వేయటం ఆనందంగా ఉందని సంస్థ వ్యవస్థాపకులు కటికల శివభాగ్యరావు తెలిపారు. బాపట్ల ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం జరిగిన స్నేహక్లబ్ ఆత్మీయ సమావేశం డాక్టర్ కాగిత వరప్రసాదరావు అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా శివభాగ్యరావు మాట్లాడుతూ స్నేహక్లబ్ 24 సంవత్సరాల క్రితం స్థాపించి అనతికాలంలోనే శాఖోపశాఖలుగా విస్తరింపచేసి ఎందరో అభాగ్యులకు ,అనాథలకు, అట్టడుగు వర్గాల, వెనుకబడిన వర్గాల,దళిత గిరిజన మైనారిటీ వర్గాల వారికి ఎన్నో రకాల సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. ప్రజలకు నిత్యం సేవా కార్యక్రమాలు చేయాలనే తపనతో ఆల్ తెలుగు ప్రజా పార్టీ స్థాపించి రాబోవు ఎన్నికల్లో ఆ పార్టీ తరఫున ఆంధ్రరాష్ట్రంలో ప్రతి గ్రామ వార్డు మండల, జిల్లా పరిషత్ అసెంబ్లీ, పార్లమెంటు స్థానాలకు అభ్యర్థులను పోటీలో నిలపనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంటరానితన నిర్మూలన పోరాట సమితి వ్యవస్థాపకులు డాక్టర్ జి.చార్వాక, ఆల్ తెలుగు ప్రజా పార్టీ రాష్ట్ర కన్వీనర్ నమ్మి అప్పారావు యాదవ్, అంబేద్కర్ యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షులు విజయ రాజారావు, యువజన అధ్యక్షుడు మద్దాల డేవిడ్, ప్రముఖ అంబేద్కరిస్ట్ డాక్టర్ జి శారువాకులు,మోపర్తి జాన్ , స్నేహ క్లబ్ ట్రెజరర్ కటికల మోషే, ముప్పిరి రాజశేఖర్, ప్రముఖ దళిత నాయకురాలు లక్ష్మీ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లోని ప్రతిభను వెలికి తీసేందుకే టాలెంట్ టెస్టులు

- శ్యామల వెంకట్ రెడ్డి ఫౌండేషన్ మెగా టాలెంట్ టెస్ట్‌కు విశేష స్పందన
- 500 మంది పైగా విద్యార్థులు హాజరు
- ఈ ఏడాది నుంచి విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు

విశాలాంధ్ర కనిగిరి : కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని కేటీఆర్ టెక్నో స్కూల్ లో ఆదివారం శ్రీ శ్యామల వెంకటరెడ్డి ఫౌండేషన్ అధినేత శ్యామల కాశిరెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు 12వ మెగా టాలెంట్ టెస్ట్ నిర్వహించగా విశేష స్పందన లభించింది.కనిగిరి నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని,విద్యార్థులు 500 మంది పైగా టాలెంట్ టెస్ట్ కు హాజరయ్యారు. శ్యామల వెంకట్ రెడ్డి ఫౌండేషన్ అధినేత శ్యామల కాశిరెడ్డి టాలెంట్ టెస్ట్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కనిగిరి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి, మాజీ మంత్రి ముక్కు కాశిరెడ్డి హాజరై మొదటి ఐదు ర్యాంకులు సాధించిన విద్యార్థిని,విద్యార్థులకు బహుమతులు అందజేశారు. సిఎస్పురం మండలం పి నాగులవరం జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన బి చేతన్ రెడ్డి మొదటి ర్యాంక్ సాధించి రూ. 15 వేల నగదు బహుమతి, హెచ్ఎం పాడు మండలం మహమదాపురం జడ్పీ ఉన్నత పాఠశాల కు చెందిన ఎస్ బ్లెస్సి రెండవ ర్యాంక్ సాధించి రూ 12 వేల నగదు బహుమతి, కనిగిరి ఏపీ మోడల్ స్కూల్ కి చెందిన ఎస్ శ్రీహర్ష మూడవ ర్యాంక్ సాధించి రూ 10 వేల నగదు బహుమతి, వెలిగండ్ల జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన జె మేరీ జాస్మిన్ నాలుగో ర్యాంక్ సాధించి రూ 7 వేల నగదు బహుమతి, వెలిగండ్ల మండలం మొగుల్లూరు జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన పి స్నేహ ఐదో ర్యాంకు సాధించి రూ. 5 వేల నగదు బహుమతులు అందుకోవడం జరిగింది.

ఈ సందర్భంగా డాక్టర్ ఉగ్ర, ముక్కు కాశిరెడ్డి లు మాట్లాడుతూ విద్యార్థులలోని ప్రతిభను వెలికి తీసేలా మెగా టాలెంట్ టెస్టులును 12 సంవత్సరాలుగా శ్యామల వెంకట్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ శ్యామల కాశిరెడ్డి నిర్వహించడం అభినందనీయమన్నారు. శ్యామల కాశిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఈ ఏడాది నుంచి విద్యార్థులకు ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పౌష్టికాహారం అందజేస్తా మన్నారు. టాలెంట్ టెస్ట్ కు హాజరైన విద్యార్థులందరికీ బ్యాగు, పాడ్, పెన్నులను అందజేయడంతో పాటు భోజన సౌకర్యాన్ని ఫౌండేషన్ అధినేత శ్యామల కాశిరెడ్డి కల్పించారు. సేవా తత్వాన్ని చిన్నతనం నుంచే ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఉడుముల నారాయణరెడ్డి, కేటీఆర్ టెక్నో స్కూల్ కరెస్పాండెంట్ దశరథ రామిరెడ్డి, ముత్తిరెడ్డి వెంకట రెడ్డి, జిల్లా ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బ్యాగుల పంపిణీ

విశాలాంధ్ర - బేస్తవారిపేట : ఏపీటీఎఫ్ బేస్తవారిపేట మండల శాఖ ఆధ్వర్యంలో నూతన సంవత్సర కానుకగా బ్యాగ్‌ల పంపిణీ ఆవిష్కరణ కార్యక్రమం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిద్దేశ్వర శర్మ, మండల ఏపీటీఎఫ్ అధ్యక్షులు ఎం. హరి బాబుల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎన్ వి ప్రసాద్ రావు, రాష్ట్ర కౌన్సిలర్ ఎస్ నారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులు ఎన్ సీ వెంకటేశ్వర్లు, ఏపీటీఎఫ్ ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

బౌడా వైస్ చైర్మన్‌గా భానుప్రతాప్

విశాలాంధ్ర - బాపట్ల : బాపట్ల అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ వైస్‌చైర్మన్‌గా అన్నప్రగడ భాను ప్రతాప్ బాధ్యతలు చేపట్టారు. భాను ప్రతాప్ బాపట్ల మున్సిపల్ కమీషనర్‌గా విధులు నిర్వహించి ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా వైస్ చైర్మన్‌గా నియమించారు. ఈ నేపథ్యంలో ఆదివారం బాధ్యతలు చేపట్టారు. పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థలు భానుప్రతాప్‌కు శుభాకాంక్షలు తెలిపారు.